ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888




Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -253 | పేజీలు - 12 వెల - 03/- | శుక్రవారం 26 డిసెంబర్ 2025




## దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన
# వ్యక్తి వాజ్‌పేయి

**అమరావతిలో వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించిన చంద్రబాబునాయుడు**



**దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి వాజ్‌పేయి**
**వాజ్‌పేయ్ చొరవతోనే జాతీయ రహదారులకు మహర్దశ**
**రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన**
**వాజ్‌పేయ్ అంటే ఒక చరిత్ర...యుగపురుషుడు**
**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

అమరావతి, **25 డిసెంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి దివంగత ప్రధాని వాజ్‌పేయి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మనం జాతీయ రహదారులపై తిరుగుతున్నామంటే ఆద్యుడు వాజ్‌పేయి అని కొనియాడారు. పీపీపీ విధానంలో దేశం అభివృద్ధి చెందుతుందని ఆలోచించి.. ఆచరణలో పెట్టిన వ్యక్తి వాజ్‌పేయి అని సీఎం వెల్లడించారు. రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన వంటివి ఏర్పాటు చేసి సంపదను సృష్టించిన వ్యక్తి వాజ్‌పేయి అని తెలిపారు. ఈరోజు ఒక చరిత్ర.. ఒక యుగ పురుషుడు పుట్టిన రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మిగతా 2లో...

## కాంగ్రెస్ ప్రభుత్వాలన్నీ ఒక్క కుటుంబాన్ని మాత్రమే కీర్తించాయి


**ఒక్క కుటుంబానికే ఘనతలన్నీ ఆపాదించాయి**
**ప్రధాని మోదీ విమర్శలు**



2లో.

## కర్ణాటకలో పెను విషాదం

**: లారీ-బస్సు ఢీ.. మంటల్లో చిక్కుకుని 13 మంది సజీవ దహనం!**



2లో.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం..

**బస్సు టైరు పేలి తొమ్మిది మంది మృతి!**

**చెన్నై-తిరుచ్చి జాతీయ రహదారిపై ఘటన**



## ఒడిషాలో భారీ ఎన్‌కౌంటర్

**మావోయిస్ట్ కీలక నేత గణేశ్ హతం**
**మొత్తం నలుగురు మృతి చెందినట్లు వెల్లడి**



భువనేశ్వర్, **25 డిసెంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** ఒడిశాలోని కందమాల్ జిల్లా గుమ్మా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు పాకా హనుమంతు అలియాస్ గణేశ్ ఉయికే ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మిగతా 2లో...

## జగన్‌తో ఏం ఒప్పందం జరిగిందో కేసీఆర్ చెప్పాలి..

**కాళేశ్వరం స్కామ్ నుంచి దృష్టి మళ్లించేందుకే కృష్ణా జలాల గురించి :సంజయ్**
**ముడుపుల కోసం తెలంగాణను తాకట్టు పెట్టారని మండిపాటు**
**రేవంత్ భాష ఆయన్నే నష్టపరుస్తుందని వ్యాఖ్య**



హైదరాబాద్/ **25 డిసెంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** కృష్ణా నదీ జలాల అంశంపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న వ్యాఖ్యలను కేంద్రమంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ తీవ్రంగా ఖండించారు. కాళేశ్వరం ప్రాజెక్టు స్కాం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే కేసీఆర్ ఇప్పుడు కృష్ణా జలాల విషయాన్ని తెరపైకి మిగతా 2లో...

## రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎవరి తోలు తీస్తారు?: హరీశ్ రావు

**అనాథ విద్యార్థులకు సమయానికి భోజనం అందించలేక పోతున్నారన్న హరీశ్ రావు**
**ప్రభుత్వంపై ప్రజల్లో ఆగ్రహం పెరుగుతోందని వ్యాఖ్య**
**విద్యార్థుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేయకపోతే ఉద్యమాలు తప్పవని హెచ్చరిక**



హైదరాబాద్/ **25 డిసెంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అనాథ విద్యార్థులకు సమయానికి భోజనం అందించలేని దయనీయ స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయన విమర్శించారు. మిగతా 2లో...

## కంబోడియా సైబర్ ముఠా గుట్టు రట్టు చేసిన ఏపీ సీఐడీ




2లో.

**పశ్చిమ బెంగాల్ లో అంతర్జాతీయ నేరస్తుడి అరెస్ట్**
**విశాఖ, బెంగాల్, ఒడిశా కేంద్రంగా సిమ్ బాక్స్ కేంద్రాలు**
**1400 సిమ్ కార్డుల స్వాధీనం**

## తెలుగు రాష్ట్రాల్లో క్రిస్మస్ శోభ



### చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు

**మెదక్ చర్చికి వేలాదిగా భక్తుల రాక**
**హైదరాబాద్ చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు**
**విజయవాడలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు**
**పులివెందుల చర్చిలో ప్రార్థనలో పాల్గొన్న జగన్, కుటుంబ సభ్యులు**

హైదరాబాద్/విజయవాడ, **25 డిసెంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** క్రిస్మస్ వేడుకలను తెలుగు రాష్ట్రాల్లోని క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పలు చర్చిల్లో క్రిస్మస్ ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో మొదలయ్యాయి. ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చర్చి పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. క్రిస్మస్ వేడుకల ప్రారంభ సూచకంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బుధవారం అర్థరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి చుట్టూ శిలువ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. శిలువను ముందు ఉంచి క్రైస్తవులు ప్రార్థనా గీతాలు ఆలపిస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ ఊరేగింపు సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని చర్చి ప్రాంగణాలు ఆధ్యాత్మిక సందేశాలతో మార్మోగాయి. మిగతా 7లో...

## ముగిసిన పోలీసు కస్టడీ

**ఇతర నిందితులతో కలిపి ప్రభాకర్‌రావును విచారించిన సిట్ అధికారులు**
**పెన్‌డ్రైవ్ నుంచే ఆధారాలు సేకరించిన సిట్**
**ఫోన్ ట్యాపింగ్ వెనుక బీఆర్ఎస్ రాజకీయ ప్రముఖుల పాత్రను గుర్తించిన అధికారులు**



హైదరాబాద్/ **25 డిసెంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం గురువారం కీలక దశకు చేరుకున్నది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును 14 రోజుల పాటు విచారించిన సిట్ అధికారులు అనేక కీలక ఆధారాలను సేకరించారు. గురువారం చివరి రోజు కాగా మిగతా 2లో...

# దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి వాజ్‌పేయి

(మొదటి పేజీ తరువాయి)

గురువారం నాడు అటల్ – మోడీ సుపరిపాలన యాత్ర ముగింపు సభలో సీఎం మాట్లాడుతూ.. శత జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నరోజును.. ప్రజా రాజధాని, దేవతల రాజధాని అమరావతిలో జరుపుకోవడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. దేవతల రాజధాని ఏ విధంగా ఉందో ఊహించుకుంటున్నారన్నారు. అమరావతిని ప్రపంచం మొత్తం గుర్తు పెట్టుకునేలా చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ ప్రాంత రైతులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని.. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 33వేల ఎకరాల భూమిని 29వేల మంది రైతులు ఒక్క రూపాయి తీసుకోకుండా ఇచ్చారని తెలిపారు. అటువంటి స్ఫూర్తిని ఇచ్చిన రైతులకు శిరస్సు వంచి నమస్కారాలు తెలియచేస్తున్నట్లు చెప్పారు. అమరావతిలో ఒక చరిత్రను సృష్టించే విధంగా వాజ్‌పేయి విగ్రహం ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఈనెల 11 నుంచి అటల్ మోదీ సురిపాల యాత్రను ప్రారంభించారని తెలిపారు. అమరావతిలో 14 అడుగుల వాజ్‌పేయ్ విగ్రహాన్ని ఆవిష్కరించామని సీఎం తెలిపారు. శాశ్వతంగా ప్రజలకు గుర్తుండిపోయేలా ఈ స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. దేశానికి సుపరిపాల యాత్రను పరిచయం చేసిన వ్యక్తి వాజ్‌పేయి అని.. అందుకే మోదీ డిసెంబర్ 25న గుడ్ గవర్నెన్స్ డేగా ప్రకటించారన్నారు. ఆరోజు వాజ్‌పేయి, నేడు మోదీ విలక్షణమైన వ్యక్తిత్వం, చరిత్రను తిరగరాసే నాయకత్వం వారిలో ఉందని చెప్పుకొచ్చారు. తనకు ఎప్పుడూ స్ఫూర్తిని ఇచ్చే నేత ఎన్టీఆర్ అని అన్నారు. దేశంలో యాంటీ కాంగ్రెస్ కోసం పని చేసిన నేతలు వాజ్‌పేయి, ఆ తర్వాత ఎన్టీఆర్ మాత్రమే అని తెలిపారు. ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని నాడు కుట్రతో కూలిస్తే.. అండగా నిలబడిన వ్యక్తులు వాజ్‌పేయి,
అద్వానీ మాత్రమే అని గుర్తుచేశారు. నేషనల్ ఫ్రంట్ పెట్టి చైర్మన్‌గా వాజ్‌పేయికు సహకరించిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. డిసెంబర్ 25న గ్వాలియర్‌లో సామాన్య కుటుంబంలో వాజ్‌పేయి పుట్టారని.. జనసంఘ్ బీజేపీ నుంచి 10 సార్లు ఎంపీ, రెండుసార్లు రాజ్యసభకు ఎంపిక అయ్యారని తెలిపారు. మంచి వక్తతో పాటు, అద్భుతమైన కవి, మానవతావాది వాజ్‌పేయి అని అన్నారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు తాను చాలా సన్నిహితంగా ఉన్నానని.. అటల్ పని చేసే ఆలోచనలు బాగా తెలిసిన వ్యక్తిని తానే అని తెలిపారు. విమానాల గురించి అడిగితే వెంటనే అనుమతులు ఇచ్చారని.. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు హైదరాబాద్‌లో వచ్చిందంటే అటల్ జీ కారణమన్నారు. దేశంలో లక్షా 46వేల కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. ఆరోజు అణు పరీక్షలు చేస్తే డబ్బులు ఇవ్వమని అమెరికా ఆంక్షలు పెడితే.. తనకు దేశం ముఖ్యమని అణుపరీక్షలు చేసిన వ్యక్తి వాజ్‌పేయి అని వెల్లడించారు. నాడు వాజ్‌పేయి కార్గిల్ యుద్ధం.. నేడు మోదీ ఆపరేషన్ సింధూర్ చరిత్రలో మిగిలి పోతాయన్నారు. దేశం జోలికి వస్తే ఖబడ్దార్ అని నిరూపించిన నాయకులు వాజ్‌పేయి, నరేంద్ర మోదీ అని పేర్కొన్నారు. కొంతమంది నాయకులు శాశ్వతంగా స్ఫూర్తిని ఇస్తారని.... దేశం కోసం బతుకుతారని, దేశం కోసం ఆలోచిస్తారన్నారు. మరికొంత మంది నాయకులు మాత్రం స్వార్థం కోసమే ఆలోచిస్తారని.... స్వార్థం కోసమే పని చేస్తారని విమర్శించారు. ఈ భారతదేశం ఉన్నంత కాలం భారతీయుల గుండెల్లో ఉండే వ్యక్తి






వాజ్‌పేయి అని స్పష్టం చేశారు. అందుకే అమరావతిలో విగ్రహం, స్మృతి వనం పెట్టుకున్నామని వివరించారు. ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఎన్టీఆర్, వాజ్‌పేయి చేసిన సేవలు గుర్తుండిపోయేలా ఎన్డీఏ ప్రభుత్వం కార్యక్రమాలు చేస్తుందని వెల్లడించారు. ప్రపంచంలో భారత్ దేశం 11వ స్థానంలో ఉంటే... మోదీ సారథ్యంలో నాలుగో స్థానంలోకి తెచ్చారన్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో నెంబర్ వన్ దేశంగా తయారు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆ సత్తా, ఆ శక్తి నరేంద్ర మోదీకి ఉందన్నారు. ఆరోజు వాజ్‌పేయి, ఎన్టీఆర్... దేశం కోసం ఆలోచించారని, తెలుగు జాతీ కోసం ఆలోచన చేశారని.. నేడు మోదీ, తాను కలిసి దేశాన్ని, రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపే బాధ్యత తీసుకుంటున్నామని తెలిపారు. అమరావతిలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని.. ఇంకా గేర్ పెంచుతామన్నారు. ఐటీకి సంబంధించి సైబరాబాద్‌లో హైటెక్ సిటీని ఓపెన్ చేసిన వ్యక్తి వాజ్‌పేయి అని తెలిపారు. నేడు అమరావతిలో క్వాంటమ్ బిల్డింగ్‌ను త్వరలోనే ఓపెన్ చేసుకోబోతున్నామని చెప్పారు. అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, అభివృద్ధికి మోదీ పూర్తిగా సహకారం అందిస్తున్నారని చెప్పారు. మొన్నటి వరకు వెంటిలేటర్‌పై ఉన్న ఏపీ.. ఇప్పుడు తిరిగి కోలుకుని, నిలబడే పరిస్థితికి వచ్చామన్నారు. వాజ్‌పేయి చేసిన అభివృద్ధి, చూపిన దారి, స్ఫూర్తి, పీపీపీల ద్వారా సంపదను సృష్టించారని.. ఇప్పుడు ఏమీ తెలియని నాయకులు పీపీపీ గురించి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మెరుగైన సేవలు అందించాలన్నా.. సంపద సృష్టించాలన్నా.. ఉద్యోగాలు కల్పించాలన్నా.. పీపీపీ మోడల్ కరెక్ట్ అని అందరం చూశామన్నారు. కొంతమంది అబద్ధాలు ప్రచారం చేయడమే కాకుండా.. అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం అయితే జైలులో పెడతామనే నాయకులు తయారయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంపద, ఆనందం, ఆరోగ్యం.. ఈ మూడు ప్రతిఒక్కరికీ అందించే దిశగా ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు. ఆనాడు వాజ్‌పేయి, ఎన్టీఆర్ స్ఫూర్తి.. ఇప్పుడు తమకు పూర్తిగా సహకారం అందించే వ్యక్తి నరేంద్రమోదీ అని చెప్పుకొచ్చారు. ఈ స్ఫూర్తిని ఇంటింటికీ తీసుకు వెళ్లే బాధ్యత తీసుకోవాలని కూటమి నేతలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు.

## జగన్‌తో ఏం ఒప్పందం జరిగిందో కేసీఆర్ చెప్పాలి..

(మొదటి పేజీ తరువాయి)

తీసుకొస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ అంశంపై మాట్లాడే నైతిక హక్కు కేసీఆర్‌కు లేదని స్పష్టంగా చెప్పారు. కృష్ణా జలాల పంపకాల్లో తెలంగాణకు జరిగిన నష్టానికి పూర్తిగా కేసీఆర్‌నే బాధ్యుడని వ్యాఖ్యానించారు. కృష్ణా నదీ జలాల పంపకాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను కేసీఆర్ తాకట్టు పెట్టారని బండి సంజయ్ ఆరోపించారు. "కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 299 టీఎంసీలకే ఒప్పందం చేసుకున్నారు. 575 టీఎంసీల కోసం పోరాడాల్సిన సందర్భంలో కేసీఆర్ మౌనంగా ఉన్నారు. ముడుపుల కోసమే తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టారు" అని విమర్శించారు. ఈ విషయాలను ఆధారాలతో సహా బయట పెట్టింది తానేనని చెప్పారు. ఏపీ మాజీ సీఎం జగన్‌తో ఏం ఒప్పందం జరిగిందో ప్రజలకు కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పట్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో తానే అపెక్స్ కౌన్సిల్ సమావేశం జరిపించానని బండి సంజయ్ గుర్తు చేశారు. కృష్ణా జలాల అంశంలో కేసీఆర్ పాత్ర పూర్తిగా ద్రోహపూరితమని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో వెలుగులోకి వస్తున్న అక్రమాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే కేసీఆర్ కృష్ణా జలాల అంశాన్ని లేవనెత్తుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం స్కాం నుంచి తప్పించుకునేందుకే కొత్త ఇష్యూ తీసుకొచ్చారని దుయ్యబట్టారు. కేసీఆర్ కుటుంబం మొత్తం తెలంగాణకు భారంగా మారిందని బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "కేసీఆర్ కుమారుడు కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారు. కేసీఆర్ కుటుంబమే తెలంగాణకు పెద్ద శని. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం" అని స్పష్టం చేశారు. ఇదే సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యల్ని కూడా బండి సంజయ్ తప్పుబట్టారు. "ఎవరి మీద విమర్శలు చేసినా మాటల తీరులో సంయమనం ఉండాలి. రేవంత్‌రెడ్డి మాట్లాడిన భాష సరైనది కాదు. ఇలాంటి మాటలు చివరకు ఆయన్నే నష్టపరుస్తాయి" అని సూచించారు. హిందూ ధర్మం ప్రతి వ్యక్తి సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటుందని తెలిపారు. గతంలో కేసీఆర్ అనుచితంగా మాట్లాడినప్పుడు తాము ఖండించామని, ఇప్పుడు సీఎం రేవంత్ కూడా తన మాటలపై పునరాలోచన చేసుకోవాలని సూచించారు.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం..

### బస్సు టైరు పేలి తొమ్మిది మంది మృతి!

చెన్నై–తిరుచ్చి జాతీయ రహదారిపై బుధవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. తిరుచ్చి నుంచి చెన్నై వెళ్తున్న తమిళనాడు స్టేట్ ఎక్స్‌ప్రెస్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (%ూజుజ%) బస్సు టైరు పేలడంతో జరిగిన ఈ ప్రమాదంలో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో నలుగురి పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. పోలీసుల కథనం ప్రకారం.. కడలూరు జిల్లా ఎళుత్తూరు సమీపంలో బస్సు ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా ముందు టైరు పేలిపోయింది. దీంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బస్సు ఒక్కసారిగా సెంట్రల్ డివైడర్‌ను ఢీకొట్టి, అవతలి వైపు రోడ్డుపైకి దూసుకెళ్లింది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న రెండు కార్లను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు రెండు కార్లు ఆనవాలు లేకుండా నుజ్జునుజ్జయ్యాయి. కార్లలో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందగా, చికిత్స పొందుతూ మరో ఇద్దరు ప్రాణాలు విడిచారు. మృతుల్లో కరూరుకు చెందిన ప్రముఖ బంగారు వ్యాపారి రాజరత్నం (69), ఆయన భార్య రాజేశ్వరి (57), డ్రైవర్ జయకుమార్ ఉన్నారు. మరో కారులో ప్రయాణిస్తున్న పుదుక్కోట్టై వాసులు ముబారక్, తాజ్ బిర్కా, సిరాజుద్దీన్ కూడా ఈ ప్రమాదంలో మరణించారు. సిరాజుద్దీన్ తన బంధువును కెనడా పంపేందుకు చెన్నై ఎయిర్‌పోర్టుకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు, స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. వాహనాల శిథిలాల మధ్య చిక్కుకున్న మృతదేహాలను వెలికితీయడం అధికారులకు కష్టతరంగా మారింది. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి, గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించింది. తమిళనాడులో ఇటీవల హైవేలపై జరుగుతున్న వరుస ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. వాహనాల ఫిట్‌నెస్, క్రమం తప్పకుండా నిర్వహణ పనులను పర్యవేక్షించకపోవడమే ఇలాంటి టైరు పేలుడు ఘటనలకు కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కర్ణాటకలో పెను విషాదం

### : లారీ-బస్సు ఢీ.. మంటల్లో చిక్కుకుని 13 మంది సజీవ దహనం!

కర్ణాటకలో ఈ తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును లారీ ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా కాలిబూడిదవగా.. ప్రాథమిక సమాచారం ప్రకారం 13 మంది ప్రయాణికులు మంటల్లో చిక్కుకుని సజీవ దహనమైనట్లు తెలుస్తోంది. బెంగళూరు నుంచి గోకర్ణకు సుమారు 30 మంది ప్రయాణికులతో బయలుదేరిన ఈ బస్సు.. హెబ్బులి హైవేపై హిరియూర్ సమీపంలోని గోర్లట్టు వద్దకు చేరుకోగానే ఎదురుగా వచ్చిన లారీ బలంగా ఢీకొట్టింది. తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో, ప్రయాణికులంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఈ ప్రమాదం జరగడంతో తప్పించుకునే అవకాశం లేకుండా పోయింది. లారీ ఢీకొన్న వెంటనే బస్సులో మంటలు చెలరేగి నిమిషాల వ్యవధిలోనే వాహనం మొత్తం వ్యాపించాయి. మంటల ధాటికి బస్సు పూర్తిగా కాలిబూడిదైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 30 మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. మృతదేహాలు పూర్తిగా గుర్తుపట్టలేనంతగా కాలిపోవడంతో మృతుల గుర్తింపు పోలీసులకు సవాలుగా మారింది. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కాంగ్రెస్ ప్రభుత్వాలన్నీ ఒక్క కుటుంబాన్ని మాత్రమే కీర్తించాయి

### ఒక్క కుటుంబానికే ఘనతలన్నీ ఆపాదించాయి: ప్రధాని మోదీ విమర్శలు

లక్నో, డిసెంబరు 25: స్వాతంత్ర్యం వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వాలన్నీ ఒక్క(నెహ్రూ) కుటుంబాన్ని మాత్రమే కీర్తిస్తూ మిగతా జాతీయ నాయకులను విస్మరించాయని ప్రధాని మోదీ విమర్శించారు. ఘనతలన్నీ ఒక్క కుటుంబానికే ఆపాదించారనే విషయం ఎవరూ మరచిపోవద్దని ఆయన నెహ్రూ కుటుంబాన్ని ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని రాష్ట్ర ప్రేరణా స్థల్‌లో మాజీ ప్రధాని వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా 65 అడుగుల కాంస్య విగ్రహాన్ని మోదీ ఆవిష్కరించారు. ఇదే చోట శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ విగ్రహాలను కూడా ప్రధాని ఆవిష్కరించారు. 98 వేల అడుగుల విస్తీర్ణంలో కమలం ఆకారంలో నిర్మించిన మ్యూజియాన్ని కూడా ప్రారంభించారు. వాజ్‌పేయి ప్రాతినిధ్యం వహించిన ఉత్తరప్రదేశ్ ప్రస్తుతం రక్షణ ఉత్పత్తుల తయారీలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచబోతుందన్నారు. గత ఎన్డీయే ప్రభుత్వాల సుపరిపాలనను మరింత ముందుకు తీసుకెళు తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, గవర్నర్ ఆనందిబెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎవరి తోలు తీస్తారు?: హరీశ్ రావు

(మొదటి పేజీ తరువాయి)

క్రిస్మస్ పండుగ సందర్భంగా సిద్ధిపేటలో అనాథ విద్యార్థులను కలిసిన హరీశ్ రావు, వారి సమస్యలు తెలుసుకున్నారు. గురుకులాలు, కస్తూర్బా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన మెస్ బిల్లులు, కాస్మటిక్ చార్జీలు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని హరీశ్ గుర్తు చేశారు. ప్రభుత్వం కమీషన్లకే ప్రాధాన్యం ఇస్తోందని, కమీషన్ లేని పనులను కావాలని ఆలస్యం చేస్తున్నట్లు ఆరోపించారు. "విద్యార్థులు కమీషన్లు ఇవ్వలేరు కాబట్టే వారి బిల్లులు చెల్లించడం లేదేమో" అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.
విద్యార్థుల బిల్లుల విషయంలో గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి గొప్పలు చెప్పారని, కానీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని మండిపడ్డారు. "మాటలు మాత్రం ఆకాశాన్ని తాకుతాయి... చేతలు మాత్రం గడప కూడా దాటవు" అంటూ సీఎం పనితీరును ఎద్దేవా చేశారు.
"నువ్వే ముఖ్యమంత్రివి, నువ్వే విద్యాశాఖ మంత్రివి%ెూ% అయినా విద్యార్థుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయంటే ఇంకెవరిని అడగాలి?" అని హరీశ్ ప్రశ్నించారు. బిల్లులు చెల్లించకపోతే తోలు తీస్తానని గతంలో సీఎం చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, ఇప్పుడు ఆ తోలు ఎవరి మీద తీస్తారని నిలదీశారు.
ప్రభుత్వం తీరుపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం పెరుగుతోందని హెచ్చరించారు. కేసీఆర్ ప్రెస్‌మీట్ తర్వాత కాంగ్రెస్ నాయకుల్లో భయం మొదలైందని, అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నారని విమర్శించారు. విద్యార్థుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని... లేకపోతే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. విద్య, సంక్షేమ రంగాలను నిర్లక్ష్యం చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు.

## క్రిస్మస్‌తో శాశ్వత శాంతి సందేశం: ప్రధాని మోడీ




న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ గురువారం ఢిల్లీ కాథేడ్రల్ రిడెంప్షన్ చర్చిలో ఉదయం వేళ క్రిస్మస్ ప్రార్థనా సేవా కార్యక్రమానికి హాజరయ్యారు. ఇక్కడికి భారీగా తరలివచ్చిన క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ చర్చిలో కనులపండువగా ఢిల్లీ బిషప్ రెవరెండఖ డాక్టర పాల్ స్వరూప్ ఆధ్వర్యంలో ప్రార్థనలు, గీతాలాపనలు, ఆచారం ప్రకారం ఏసుక్రీస్తు సంస్మరణ జరిగింది. ప్రధాని మోడీ కోసం ప్రత్యేక ఆధ్యాత్మిక సందేశం కూడా వెలువరించారు. ఈ కార్యక్రమం తనకు అమితానందం కల్గించిందని ప్రధాని మోడీ ఆ తరువాత సామాజిక మాధ్యమంలో తెలిపారు. %ూశ్రీంశీ =ము౦% – భారీగా ఐఎఎస్‌ల బదిలీ %ూఏజవతీఅంవఎవత్% క్రిస్మస్ శాంతి భావనా స్ఫూర్తితో సమాజంలో సహృదయత, సామరస్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రేమ శాంతి, సహనం అనే కాలాతీత సందేశం ఎలుగెత్తి చాటారని కొనియాడారు. అంతకు ముందు ప్రధాని మోడీ దేశ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు, ఢిల్లీలోని క్రిస్టియన్ వర్గాల ప్రతి కార్యక్రమానికి ప్రధాని మోడీ ప్రతి ఏటా హాజరవుతున్నారు. క్రిస్మస్ పర్వదిన నేపథ్యంలో ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ కూడా సందేశంలో సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. సంతోషకర క్రిస్మస్ పరస్పర విశ్వాసం, ఆదరణ, ఆత్మీయతలకు ప్రాతిపదిక కావాలని ఆకాంక్షించారు.

## కంబోడియా సైబర్ ముఠా గుట్టురట్టు చేసిన ఏపీ సీఐడీ

కంబోడియా దేశం నుంచి సైబర్ నేరాలకు పాల్పడుతున్న అంతర్జాతీయ ముఠా నెట్ వర్క్ ను ఏపీ సీఐడీ పోలీసులు ఛేదించారు. ఏపీలోని విశాఖపట్నంతో పాటు బెంగాల్, ఒడిశా కేంద్రంగా నేరాలకు పాల్పడుతున్న ఈ ముఠాకు చెందిన నేరస్తుడిని పశ్చిమ బెంగాల్ లో అరెస్టు చేశారు. డైరెక్టరేట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్ సహకారంతో ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు సీఐడీ అధికారులు వెల్లడించారు. నిందితుడి దగ్గరి నుంచి 1400 సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విశాఖపట్నం, బెంగాల్, ఒడిశాలలో సిమ్ బాక్స్ కేంద్రాలను ఏర్పాటు చేసుకుని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు.

## ముగిసిన పోలీసు కస్టడీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ కేసులో ఇప్పటికే అరెస్టు అయిన బెయిల్‌పై ఉన్న ఎస్ఐబీ డీఎస్పీ ప్రవీణ్‌రావు, నగర్ టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు, అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతయ్య, ఒక మీడియా ఛానల్ యజమాని శ్రవణ్‌కుమార్‌లను కలిపి జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయంలో అధికారులు 10 గంటలకుపైగా విచారించారు. అంతకు ముందు ఫోన్ ట్యాపింగ్ జరిపే విషయంపై ప్రభాకర్‌రావు తనకు ఇచ్చిన ఆదేశాల గురించి మరోసారి పై నలుగురు అధికారులను మరోసారి సిట్ అధికారులు విచారించారు. ఆ సమయంలో ప్రభాకర్‌రావును ఎదుటగానే ఉంచుకుని వారిపై ప్రశ్నల వర్షం కురిపించారు. మధ్యలో వారు చెబుతున్న అంశాలపై ప్రభాకర్‌రావును క్రాస్ ఇంటరాగేషన్ చేసి కొన్ని కీలక వివరాలను రాబట్టినట్టు తెలిసింది. ఆ సమయంలో సైతం ప్రభాకర్‌రావు కొన్ని ప్రశ్నలకు నో అంటూ సమాధానం ఇచ్చాడని తెలిసింది. కాగా, ఆయన నో అన్నప్పటికీ ఆయన కింద పనిచేసిన పై నలుగురు అధికారులు ఇచ్చిన సమాచారంలో ఉన్న నిజాలను దర్యాప్తు అధికారులు గట్టిగా విశ్వసిస్తూ దానికి సంబంధించిన ఆధారాలను సైతం సేకరించినట్టు తెలిసింది. మొత్తం మీద ఈ కీలక విచారణలో ఫోన్ ట్యాపింగ్ జరిగిన వ్యవహారం, జరిపించింది ఎవరు? వారి నేరాన్ని రుజువు చేసే ఆధారాలను సిట్ అధికారులు సమగ్రంగా సేకరించినట్టు తెలిసింది. శుక్రవారంతో ప్రభాకర్‌రావు కస్టడీకి సంబంధించి సుప్రీం కోర్టు ఇచ్చిన గడువు పూర్తికానుండటంతో ఆయనను విడుదల చేయడానికి అవసరమైన చర్యలను కూడా సిట్ అధికారులు తీసుకుంటున్నట్టు తెలిసింది. కాగా, ప్రభాకర్‌రావుకు సంబంధించిన పెన్‌డ్రైవ్ నుంచి ఫోన్ ట్యాపింగ్ చేశారనడానికి కీలకమైన ఆధారాలను అధికారులు విశ్లేషించి సేకరించారని సమాచారం. బీఆర్ఎస్‌కు చెందిన ప్రముఖ నేతల పాత్రను కూడా గుర్తించినట్టు తెలిసింది. ఈ విచారణలో సిట్ సభ్యులు అంబర్‌కిశోర్ ఝా, విజయ్ కుమార్, రితురాజ్, నారాయణరెడ్డి, శ్రీధర్, వెంకటగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఒడిషాలో భారీ ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

ఆయనపై రూ.1.10 కోట్ల రివార్డు కూడా ఉందని తెలిపారు. హనుమంతు స్వస్థలం తెలంగాణలోని నల్గొండ జిల్లా చండూరు మండలం పు÷–లలెంల గ్రామం అని అధికారులు తెలిపారు. మరోవైపు ఘటనాస్థలిలో ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మావోయిస్టుల కోసం గాలింపు కొనసాగుతోంది. పాక చంద్రయ్య, పాపమ్మ దంపతుల ఆరుగురు సంతానంలో గణెశిష్ మొదటివారు. ఆయన 1961లో జన్మించారు. హనుమంతుకు ముగ్గురు చె÷–లలెళ్లు, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. చండూరులో పదోతరగతి, ఇంటర్, డిగ్రీ నల్గొండలో చేస్తూ రాడికల్ యూనియన్‌లో పనిచేశారు. 45 ఏళ్ల క్రితం ఏచూరి శ్రీనివాస్ హత్యలో ఆయన కీలకపాత్ర పోషించారు. అనంతరం అజ్ఞాతంలోకి వెళ్లి నక్సలైట్ ఉద్యమంలో చేరారు. అప్పటినుంచి ఆయన ఇంటివైపు చూడలేదు. ఆయన అమ్మ, నాన్న చనిపోయినప్పుడు కూడా రాలేదు. మండల కమిటీ నుంచి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి నేతగా ఎదిగి మూడు రాష్ట్రాలకు కేంద్ర కమిటీ సభ్యుడిగా పనిచేశారు. ఇటీవలి కాలంగా ఆరోగ్యం బాగాలేక ఇబ్బంది పడుతున్నారని సమాచారం. ÷ూక హనుమంతు చిన్నప్పటినుంచే కమ్యూనిస్టు భావజాలం కలిగి ఉన్నారని ఆయన సోదరుడు తెలిపారు. హనుమంతు తండ్రి సీపీఎం పార్టీలో పనిచేశారు. దీంతో చదువుకునే రోజుల్లోనే ఉద్యమం వైపు వెళ్లారు.

## నూతన ఎస్సై- పి.తిరుపాలుకు ఘనంగా సన్మానం చేసిన పాములపాడు మండల టిడిపి నాయకులు.



**పాములపాడు డిసెంబర్ 25 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పి.తిరుపాలు కు మండల కన్వీనర్- జి.రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో క్లస్టర్ ఇంచార్జీ హరినాథ్ రెడ్డి, రుద్రవరం సురేష్, తెలుగుయువత మండల అధ్యక్షుడు-షేక్.కరీంబాష, మండల నాయకులు మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ జి.హరిప్రసాద్ యాదవ్, సొసైటీ ల చైర్మన్లు సి.గోవిందు, లక్ష్మీకాంత రెడ్డి, లింగాల సర్పంచ్ మల్లీశ్వర రెడ్డి, స్వాములు, హాఫీజ్, ఏర్వ.నాగలక్ష్మి రెడ్డి, లింగస్వామి,ఆదిరెడ్డి, ఉన్నం రాము, గజ్జెల భాస్కర్ రెడ్డి, శివశంకర స్వామి, రంగస్వామి, రమేష్ నాయక్, బాలస్వామి, కాంట్రాక్టర్ కడుమూరి.గోపాల్ తదితర నాయకులతో, కార్యకర్తలతో కలసి శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి, పుష్పగుచ్చాలు చేతికి అందించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేయడం జరిగింది.

## పాములపాడు నూతన ఎస్సై-పి.తిరుపాలు కు ఘనంగా సన్మానం చేసిన వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ



**పాములపాడు డిసెంబర్ 25 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పి.తిరుపాలు కు సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు తరపున వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ ఆధ్వర్యంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ (డీసీ)ఆల్ఫ్రెడ్, బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్, బొమ్మ రాజేష్, వేమారెడ్డి, నులక యువరాజు, బోనాల భాస్కర్, జనసేన శేషు, సుబ్బారావు తదితర నాయకులతో, కార్యకర్తలతో కలిసి శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి, పుష్పగుచ్ఛం చేతికి అందించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడుకు సన్మానం

### సన్మానం చేసిన టీడీపీ శ్రేణులు





**ఎమ్మిగనూరు, డిసెంబర్, 25,(రిపబ్లిక్ న్యూస్):** తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎమ్మిగనూరుకు చెందిన టీడీపీ నాయకులు భాస్కర్ల చంద్రశేఖర్ గారిని ఎంపిక చేస్తూ రాష్ట్ర టీడీపీ అధిష్టానం బుధవారం ప్రకటించింది. చురుగ్గా పార్టీలో పనిచేసే కార్యకర్తలకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి తగిన గుర్తింపు ఇస్తున్నారన్నారు. అనంతరం భాస్కర్ల చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవిని ఇచ్చిన సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా ముందుకు పోతానని తెలిపారు. ఈ మేరకు నియోజకవర్గం టీడీపీ శ్రేణులు ఆయనకు పెద్ద ఎత్తున పాల్గొని పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ ఎంపీపీ మల్లెపోగు దేవరాజు ఆకస్మిక మృతి- బెలగల్‌లో విషాదఛాయలు

### అంత్యక్రియలకు కేడిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి హాజరు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 25)** సి. బెలగల్ మండలం మాజీ ఎంపీపీ మల్లెపోగు దేవరాజు ఆకస్మిక మృతి స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ సందర్భంగా ఆయన స్వగ్రామంలో నిర్వహించిన అంత్యక్రియలకు కేడీసీసీబీ చైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి , కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి హాజరై మృతునికి ఘన నివాళులర్పించారు. దేవరాజు భౌతికకాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన వారు, అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మల్లెపోగు దేవరాజు ప్రజాసేవలో అంకితభావంతో పనిచేసిన నాయకుడని పేర్కొన్నారు. బెలగల్ మండలం అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా దేవరాజు గుర్తింపు పొందారని, ఆయన అకాల మరణం పార్టీకి మాత్రమే కాకుండా మండల ప్రజలకు తీరని లోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అంత్యక్రియల్లో మండల టీడీపీ నాయకులు, గ్రామస్తులు, అభిమానులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా హాజరై మృతునికి నివాళులర్పించారు.





# యేసు జననంతో సర్వ ప్రపంచం సంబరాలు





**చిప్పగిరి, డిసెంబర్,25, (రిపబ్లిక్ న్యూస్)** ఏసుక్రీస్తు ప్రభువు లోక రక్షకుడు అని, ఏసు జన్మదినం తో క్రిస్టమస్ యావత్ ప్రపంచంలో సంబరాలు జరుపుకుంటున్నారని, చిప్పగిరి పాస్టర్లు టి జయ, రాజు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన చిప్పగిరి సీయోను ప్రార్థన మందిరంలో క్రిస్మస్ పండగను పురస్కరించుకొని క్రిస్మస్ వేడుకలను సంఘ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ వాక్య సందేశాన్ని రెవరెండ్ పాస్టర్ టి జయమ్మ మాట్లాడుతూ, ఏసుక్రీస్తు ప్రభువు మానవుల పాపములను క్షమించుట నిమిత్తం పరలోకము నుండి భూలోకానికి దిగివచ్చాడన్నారు. మరియా గర్భంలో ప్రసవ దినములు నుండి ఎరుషలేములోని బెత్లహేము పట్టణంలో సత్రంలో స్థలము లేనందున శిశువును పశువుల తోటలో పరుండబెట్టిరీ అని తెలియజేశారు. ఆయన పేరే ప్రభువైన క్రీస్తు అని తెలిపారు. ఏసు పుట్టుకతో ప్రపంచంలో పెద్ద ఎత్తున కాంతి ప్రకాశింపజేసిందన్నారు. దీనిని గొర్రెల కాపరులు గమనించి చుట్టుపక్కల వారికి తెలియజేశారు అన్నారు. దీంతో ఆయా దేశాల ప్రజలు మహోన్నతుడైన లోక రక్షకుడైన దేవుడు యేసు పుట్టాడని పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకొని పండుగ చేసుకున్నారన్నారు. ప్రతి మనిషి మానవుని జీవితంలో యేసు మాదిరిగా పాపం నుండి క్షమాపణ పొంది మంచి అలవాట్లు నడివడుకలు చొప్పున నడుచుకొని ఏసుకు మాదిరిగా జీవించాలన్నారు. దీంతో పరలోక రాజ్యము చేరుకుంటారని తెలిపారు. పరలోకంలో ప్రతి మనిషికి స్థానం దక్కాలంటే భూలోకంలో బతికున్నప్పుడే వాక్యానుసారంగా నడుచుకొని లోబడి జీవించినప్పుడు పరలోక స్థానంలో స్థానం దక్కుతుందన్నారు. అనంతరం క్రిస్మస్ ఆరాధనతో యవనస్తులు సేవకులు ఆరాధన చేశారు. సాయంత్రం చిన్న పిల్లలు యేసుని పోలిన నాట్యాలు, కిడ్స్, తదితర వాటితో పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు స్వామి దాసు, సంపత్ కుమార్, జోసఫ్ విజయ్ కుమార్, ఇశ్రాయలు, సర్పంచ్ గోవిందరాజులు, లాజర్, ఏసేపు, బర్నబాసు, రాజ భూషణం, విద్యార్థులు, యవనస్తులు, ఆత్మ ఫలాలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి లోకి పలువురు నేతలు చేరికలు







**ఎమ్మిగనూరు, డిసెంబర్, 25,(రిపబ్లిక్ న్యూస్):** పట్టణం నందు స్థానిక ఎస్బిహెచ్ కాలనీ అసెంబ్లి బిజెపి కార్యలయంలో మంత్రాలయం ఆత్మ నిర్భార్భరత్ నియోజకవర్గ ఇన్చార్జ్ గురురాజు దేశాయ్ సీనియర్ నాయకులు లలిత్ జైన్,21 వార్డ్ కౌన్సిలర్ వి జి ఏ దయాసాగర్ అధ్వర్యంలో ఘనంగా మాంజీ భారత ప్రదాని అటల్ బిహారి వాజపేయి జయంతిని ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంత లకు మరియు చేస్తున్న దేశ అభివృద్ధి ,పథకాలకు ఆకర్షితులైన 24 వ వార్డు మల్లికార్జున ఆధ్వర్యంలో చాకలి నాగరాజు, రంగన్న 17వ వార్డు బజారి, లక్ష్మన్న 14వ వార్డు వీ రఘు, వీరేష్,శ్రీనివాసులు ,ఈరన్నఅశోక్ లు చేరినారు వారికి ఎమ్మిగనూరు %డ% మంత్రాలయం ఆత్మ నిర్భార్భరత్ నియోజకవర్గ ఇన్చార్జ్ గురురాజు దేశాయ్ సీనియర్ నాయకులు లలిత్ జైన్,21 వార్డ్ కౌన్సిలర్ విజిఏ దయాసాగర్, నందవరం మాజీ సర్పంచ్ ఎల్ఎల్సీ కాల్వ చైర్మన్ రామన్న గౌడ్ వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అలాగే మాజీ ప్రదాని అటల్ బిహారి వాజపేయి గారి జయంతి సందర్భంగా బిజెపి నాయకులు కార్యకర్తలు కలసి ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింత మహిళలకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాస్కర్ శిల్పి, గాజుల సురేంద్ర, నందవరం మండల బిజెపి ఉపాద్యాయులు హలహర్వి భీమన్న మరియు కార్యకర్తలు భారీ ఎత్తున హాజరయ్యారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే







**ఎమ్మిగనూరు, డిసెంబర్, 25(,రిపబ్లిక్ న్యూస్)** పట్టణంలోని సీఎస్ ఐ చర్చ్ మరియు ఎంబీ చర్చును ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారు సందర్శించి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రేమ, క్షమ, శాంతి మరియు మానవత్వ సందేశాన్ని ప్రపంచానికి అందించిన యేసు క్రీస్తు బోధనలు సమాజంలో మరింత విస్తరించాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చర్చ్ ఫాదర్స్, సంఘ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## తిరుమల పాదయాత్రకు వెళుతూ స్కూటర్ ఢీకొని వృద్ధుడి మృతి



**చౌడేపల్లి ప్రతినిధి డిసెంబర్ 25 రిపబ్లిక్ న్యూస్** తిరుమలకు పాదయాత్ర కోసం వెళుతూ స్కూటర్ ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన చౌడేపల్లిలో చోటుచేసుకుంది.పుంగనూరు మండలం ప్రసన్నయ్య గారి పల్లికీ చెందిన గుండ్లపల్లి శ్రీరాములు (62) భక్తుల సహకారంతో తిరుమలకు పాదయాత్ర కోసం వెళుతున్నారు.ఈ క్రమంలో పెద్ద ఎల్లకుంట్ల దాటగానే చౌడేపల్లి పుంగనూరు ప్రధాన రహదారిలో వెనుకవైపు నుంచి వస్తున్న టూవీలర్ ఢీకొన్నది. ఈ ప్రమాదంలో వృద్ధుడు అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గుత్తి ఎస్ఐ 2గా అమీర్ ఖాన్ బాధ్యతలు స్వీకరణ



**గుత్తి డిసెంబర్ 25( రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పోలీస్ స్టేషన్లో ఎస్సై-2గా అమీర్ ఖాన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో విడపనకల్లు పోలీస్ స్టేషన్లో ట్రైనీ ఎస్ఐగా పనిచేసి బదిలీపై గుత్తికి వచ్చారు. ముందుగా గుత్తి సీఐ రామారావును కలిసి రిపోర్ట్ చేశారు. అనంతరం అమీర్ ఖాన్ మాట్లాడుతూ.. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.

## పాములపాడు మండల నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన పి.తిరుపాలు.




**పాములపాడు డిసెంబర్ 25 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండల నూతన ఎస్సైగా పి.తిరుపాలు పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై పి.తిరుపాలు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో అందరితో కలిసి పనిచేస్తానని అన్నారు. మాది అనంతపురం జిల్లా అని గతంలో జూపాడుబంగ్లా మండల ఎస్సైగా మరియు ఇతర మండలాలలో కూడా పనిచేయడం జరిగిందన్నారు. ఇప్పుడు బ్రాహ్మణకొట్కూరు పోలీస్ స్టేషన్ నుండి పాములపాడుకు బదిలీపై వచ్చి ఈరోజు జాయిన్ కావడం జరిగిందన్నారు.

# రైల్వేకోడూరులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





**ఓబులవారిపల్లె డిసెంబర్ 25 రిపబ్లిక్ న్యూస్.**
రైల్వే కోడూరు మండలం రెడ్డివారి పల్లి గ్రామంలో మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి రైల్వే కోడూరు నియోజకవర్గం ఇన్చార్జి కొరముట్ల శ్రీనివాసులు స్వగృహంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులకు అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు రాజంపేట శాసనసభ్యులు అమర్నాథరెడ్డి, కడప పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు కొండూరు అజయ్ రెడ్డి రైల్వేకోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది మాజీ శాసనసభ్యులు కొరమట్ల శ్రీనివాసులు స్వగృహంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేసి కృష్ణ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలకు స్థానిక ప్రజలకు జరిగినది, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు కొరముట్ల శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలియజేశారు

**""చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన తల్లెం భరత్ కుమార్ రెడ్డి.,,,,,**

రైల్వే కోడూరు పట్టణంలోని చర్చిలో వైఎస్ఆర్సిపి రాయలసీమ బూత్ కమిటీ ఇంచార్జ్, డిఆర్ సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



నిర్వహించడం జరిగింది . వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానుల మధ్య ఆయన ప్రార్థన నిర్వహించి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు చర్చి ఫాదర్ ఆయనకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

**,,, క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేసిన కస్తూరి.....**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు, రైల్వేకోడూరులో గురువారం తుమ్మల రమణయ్య నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని భారీ కేక్ కట్ చేసి క్రిస్మస్ సోదర సోదరీమణులకు కేక్ పంచి పెట్టడం జరిగింది అనంతరం పెనగలూరు మండల సబ్ ఇన్స్పెక్టర్ రఘురాం ని క్రిస్మస్ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సత్కరించడం జరిగింది పెనగలూరు మండలం అనంతంపల్లి కర్మేలు ప్రార్థన మందిరం తుమ్మల రమణయ్య నాయుడు తుమ్మల రత్నం నాయుడు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కార్యక్రమంలో పాల్గొన్న పేదలకు కస్తూరి విశ్వనాథ నాయుడు చేతుల మీదుగా చీరలు పంచిపెట్టడం జరిగినది,

**,,,, నియోజకవర్గ ప్రజలకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసిన కూడా చైర్మన్, మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్,,,,,,**

రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ప్రజలకు కార్యకర్తలకు క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు క్రిస్మస్ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి అన్నమయ్య జిల్లా కన్వీనర్ ముక్కా రూపేష్ రెడ్డి తెలుగుదేశం పార్టీ సాయి లోకేష్ తెలుగుదేశం పార్టీతదితరుని కార్యక్రమంలో పాల్గొన్నారు సీనియర్ నాయకులు ఉన్నటి వస్దేవ రెడ్డి మల్లికార్జున్ రెడ్డి ప్రసాద్ రెడ్డి తదితరుని కార్యక్రమంలో పాల్గొన్నారు

# అటల్ జీ సేవలు మార్గదర్శకంగా భావిస్తాం



**బండి ఆత్మకూరు,డిసెంబర్25, (రిపబ్లిక్ న్యూస్): -**
భారత మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పయ్ సేవలు మార్గదర్శనీయమని బీజేపీ కిసాన్ మోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి అన్నారు. అటల్ బీహారీ వాజ్ పాయ్ శత జయంతి వేడుకల సందర్భంగా గురువారం నంద్యాలలోని వాజ్ పాయ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అటల్ జీ రాజకీయ జీవనం ప్రతి ఒక్కరికి ఆదర్శ ప్రాయమైనదని, స్ఫూర్తి దాయకమైనదన్నారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీ విదానాలను ఎంచుకుని సరికొత్త ఒరవడి సృష్టిస్తున్నారని కొనియాడారు.రాష్ట్ర అధ్యక్షులు పీవీన్ మాధవ్ చేపట్టిన యాత్రలు రాష్ట్ర వ్యాప్తంగా మంచి వాతావరణంలో కొనసాగుతున్నాయన్నారు.అలాగే నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంను యజ్ఞంలాగ చేపట్టి విజయవంతం చేసారని బిజ్జం ప్రశంసించారు.అదేవిదంగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి సూచనలమేరకు జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో అన్ని నియోజకవర్గాల్లో మా కిసాన్ మోర్చా పదాధికారులు వాజ్ పయ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారని బిజ్జం సుబ్బారెడ్డి తెలియజేసారు... త్వరలోరాష్ట్ర అధ్యక్షుల అనుమతి తో రైతు చైతన్యం ప్రోగ్రాం చేపట్టబోతున్నామని బిజ్జం మీడియా కి తెలిపారుఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు కశెట్టిచంద్ర,రామచంద్రా రెడ్డి, చిరంజీవి రెడ్డి, బొమ్మిరెడ్డి, రవి, చాందిని,రాజేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# ఓర్వకల్ మండల క్రీస్తు జన్మదినము శుభ సందర్బంగా బండ లాగు పోటీలు



**ఓర్వకల్ ప్రతినిధి, డిసెంబర్ 25, ( రిపబ్లిక్ న్యూస్)**



తెలుగు రాష్టాల స్థాయి ఓర్వకల్లు మండల కేంద్రంలో గురువారం రోజున జరిగిన,పాలబండ వృషభ రాజుల పోటీలను ABM సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది,
ఈ కార్యక్రమునకు ముఖ్య అతిధిగా హాజరై పోటీలను ప్రారంభించిన వైస్సార్సీపీ నాయకుడు కాశీరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ,మరియు ఇతర అతిధులు ZPTC రంగనాథ్ గౌడ్,D.శంకర్ రెడ్డి,మరియు దాతలు కాశీ రెడ్డి స్వామి రెడ్డి , తోట క్రిష్ణ రెడ్డి,ఎద్దుల గోపాల్ రెడ్డి, G.గోవింద్ రెడ˘¦ (RTC), బి. చంద్రశేఖర్ రెడ్డి,MPTC ఉస్మాన్ వలి, తోట చంద్ర శేఖర్ రెడ్డి,గుట్టపాడు కృష్ణా రెడ్డి, K.అల్లాస్వామి(జగన్) మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# రాజంపేట జిల్లా సాధనకు చివరి వరకు పోరాడుతా


## -జల దీక్షలో పాల్గొన్న ఆరవ శ్రీధర్.





**ఓబులవారిపల్లి డిసెంబర్ 25 రిపబ్లిక్ న్యూస్.**
రాజంపేటను జిల్లా కేంద్రంగ ప్రకటించాలని అందుకోసం చివరి వరకు పోరాడుతానని రాష్ట్ర ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ గురువారం నందలూరు మండలం చెయ్యేరు నదిలో జల దీక్షలో పాల్గొన్న అనంతరం ఆయన ఈ విధంగా స్పందించారు రాజంపేట జిల్లా సాదనే ధ్యేయంగా రాజంపేట కోడూరు జేఏసీతో కలిసి ఉద్యమంలో పాల్గొన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ ప్రాంత ప్రజల వాయిస్ ని వినాలని వారి అభ్యర్థనను వారి కోరికను మన్నించి, ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకు రాజంపేట ను అన్నమయ్య జిల్లా కేంద్రంగ ప్రకటించాలని ఆయన కోరారు రాజంపేటకు జిల్లా హెూదా రావడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు పరిపాలనా సౌలభ్యం పెరుగుతుందని, అభివృద్ధి వేగంగా జరుగుతుందని అన్నారు.ప్రజల న్యాయమైన డిమాండ్ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, రాజంపేట జిల్లా సాధన కోసం చివరి వరకు పోరాడతామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని ఉద్యమానికి మద్దతు తెలిపారు.

# రజక ఆకాంక్ష సభకు కర్నూలుఎంపీ నాగరాజును ఆహ్వానించిన రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి






**కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 25, ( రిపబ్లిక్ న్యూస్)** గురువారం రోజున,కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజును రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి మర్యాదపూర్వకంగా కలిసింది. నగరంలోని ఎంపీ కార్యాలయంలో ఆయనను కలిసి శాలువాతో సత్కరించింది.ఈ సందర్బంగా ఈ నెల 28 వ తేదీన నంద్యాలలో నిర్వహించే రజక ఆకాంక్ష సభకు హాజరుకావాలని కర్నూలు ఎంపీ నాగరాజుని,ఆహ్వానించింది.అనంతరం రజకులు ఎదురుకుంటున్న సమస్యలను ఎంపీ నాగరాజు దృష్టి కి తీసుకురాగా, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పాల్గొన్నారు

# రాయికల్ లక్ష్మీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**రాయికల్ పట్టణం డిసెంబర్ 25( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకున్నారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వేదాంత మరంగంటి శ్రీ వాస్తవ ఆలయ ప్రధాన అర్చకులు తిరునగిరి నర్సయ్య వేణుగోపాల్ సాల్వతో సత్కరించరు ఎమ్మెల్యే వెంట మునిసిపల్ మాజీ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు రాయికల్ మున్సిపల్ మాజీ చైర్మన్ మొర హనుమాన్లు రాయికల్ సింగల్ విండో మాజీ అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి పడిగల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# భక్తి శ్రద్ధలతో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## -వేడుకల్లో పాల్గొన్న వైసీపీ సీనియర్ నాయకులు బుట్టా నీలకంఠ





**ఎమ్మిగనూరు, డిసెంబర్, 25,(రిపబ్లిక్ న్యూస్):**
మానవాళికి శాంతి, క్షమ, సేవా భావాన్ని బోధించిన ఏసుక్రీస్తు ప్రభువు జన్మదినాన్ని స్థానికులు భక్తిశ్రద్ధలతో, ఆనందకరంగా ఆచరించారు.
ఈ సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ శ్రీమతి బుట్టా రేణుక భర్త, పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ పట్టణంలోని 9వ వార్డులోని ఆర్.సి.యం చర్చ్ నకు వెళ్లి క్రైస్తవ సోదర%-%సోదరీమణులతో కలసి క్రిస్మస్ మహెూత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చర్చిలో స్థానిక భక్తులతో కలసి ప్రార్థనలు, ప్రార్థనా సేవలు, శాంతి సందేశం పంచుకున్నారు.శ్రీ బుట్టా శివ నీలకంఠ క్రైస్తవ సోదర%-%సోదరీమణులకు హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజెశారు.
శ్రీ బుట్టా శివ నీలకంఠ మాట్లాడుతూ “పేదల పట్ల ప్రేమ, బాధితుల పట్ల కరుణ, సమాజానికి సేమఇవి ఏసుక్రీస్తు మనకు ఇచ్చిన అసలు సందేశాలు. ఈ విలువలు ప్రతి మనిషి హృదయంలో నిలిచినప్పుడు మాత్రమే నిజమైన మానవత్వం వికసిస్తుంది.”
యేసుక్రీస్తు వారి సందేశంలో త్యాగం, క్షమ, సహనం వంటి గుణాలు సమాజాన్ని ముందుకు నడిపే బలంగా ఉంటాయని, మతాల మధ్య భేదాలు కాకుండా పరస్పర గౌరవం, ఐక్యత సమాజ అభివృద్ధికి పునాదిగా నిలుస్తాయని స్పష్టం చేశారు, ప్రతి మనిషి ఒక కుటుంబంలా కలిసిమెలిసి జీవించాల్సిన అవసరం ఈ క్రిస్మస్ మరొకసారి గుర్తుచేస్తుంది అని ఆయన పేర్కొన్నారు.
ప్రజలతో కలిసి పండుగను జరుపుకోవడం ద్వారా ఆనందాన్ని పంచుకోవడమే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆశయమని, ప్రజల గుండెల్లో ప్రేమ, నమ్మకాన్ని నిలుపుకోవడమే పార్టీ రాజకీయాల పరమార్థమని ఆయన భావవ్యక్తం చేశారు.
ఈ క్రిస్మస్ మహాపర్వం ఎమ్మిగనూరులో మతసామరస్యానికి, సామాజిక ఐక్యతకు, మానవత్వానికి ప్రతీకగా నిలిచింది, ప్రతి ఇంటికి శాంతి, సౌభ్రాతృత్వ సందేశాన్ని చేరవేసిందని నాయకులు తెలిపారు.
ఈ మహత్తర కార్యక్రమంలో ఎమ్మిగనూరు పట్టణ మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ముగతి వీరుపాక్షి రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యు.కె. రాజశేఖర్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కోరిశెట్టి మధుబాబు, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు దొరబాబు నాయుడు, మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్, సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్, పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి, పట్టణ కార్యదర్శి గురువ మాభాష, మాజీ కౌన్సిలర్ చేనేత మల్లి,15వార్డు ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్, 5వ వార్డు నాయకులు ఇబ్రహీం, పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయ మని, బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు మంజునాథ్, 8వ వార్డు నాయకులు కిరణ్, బండారి యల్లప్ప, బండారి హనూక్, బండారి చక్రవర్తి, ఎమ్మిగనూరు మండల కార్యదర్శి తిమ్మాపురం బజారి, నందవరం మండల బీసీ సెల్ అధ్యక్షులు బాపురం చిన్న రాముడు, సొగనూరు ఎంపీటీసీ మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ గౌడ్, కడివేళ్ల కృష్ణ, కడివేళ్ల ఉరుకుందు గౌడ్, బనవాసి ఫారం రాజ్ కుమార్, మిట్ట సోమపురం సర్పంచ్ నరసింహులు, మాసుమన్ దొడ్డి శ్రీనివాసులు, తిరుపతయ్య, పోస్ట్ శ్రీను, కోటేకల్ గ్రామానికి చెందిన తయన్న, తిమ్మప్ప, వీరేష్, రాఘవేంద్ర, పాపన్న, దైవందీన్నె కె.వి. నాగరాజు, కె.వి. భరత్, బి. శీను, బి. శివ, పెద్ద మరివీడు మాజీ సర్పంచ్ దేవేంద్ర, రామాంజినేయులు, నాగేష్, రామకృష్ణ, నభి, తదితరులు పాల్గొని వేడుకలకు అపూర్వ వైభవం చేకూర్చారు.బి

# కురువలు అన్ని రంగాల్లో రాణించాలి





## కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 25, ( రిపబ్లిక్ న్యూస్)**

గురువారం రోజున,కురువలు అన్ని రంగాలలో రాణించాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.నగరంలోని పెద్దపాడు రోడ్డు లో గల శ్రీ భీరలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కురువ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 2026 క్యాలెండర్ ఆవిష్కరణ మరియు నూతనంగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన కురువలకు సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించిన ఎంపీ, అనంతరం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కర్నూలు ఎంపీ టికెట్ బీసీలకు కేటాయించినప్పుడు, ఈ సారి వదులుకుంటే మరోసారి కురువలకు అవకాశం రాదన్న ఉద్దేశంతో, ఆ టికెట్ తెచ్చుకోవడానికి చాలా ఇబ్బందులు,ఎదరుకున్నానన్నారు.తన కుల బాంధవులు కురువలందరూ ఏకదాటిగా మద్దతు తెలిపడంతోనే లక్షకు పైగా మెజార్టితో తో కర్నూల్ ఎంపీగా,గెలుపొందానన్నారు. వచ్చే ఎన్నికల్లో కురువలకు జిల్లాలో ఒక ఎంపీ టికెట్ తో పాటు ఒక ఎం.ఎల్.ఏ టికెట్ వచ్చేలా కృషి చేస్తానన్నారు.కురువలు రాజకీయంగా చైతన్యవంతులు కావాలని, రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి స్థానానికి పోటీ పడాలన్నారు.ఇక ఈ సారి జిల్లా పరిషత్ చైర్మన్ పదవని కురువలకు దక్కేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్న కర్నూలుఎంపీ, కురువలు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు శ్రీనివాసులు, రామకృష్ణ,ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార సంఘం చైర్మన్ శ్రీనివాసులు మరియు కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు

# యేసు కృపా మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

## మనుషుల యొక్క హృదయాన్ని మార్చడానికే యేసుక్రీస్తు లోకానికి వచ్చెను

### జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెహెమ్యా రెడ్డివారి నాగరాజు





**అనంతపురం రూరల్, డిసెంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** మనసుల యొక్క హృదయాన్ని మార్చడానికే ఏసుక్రీస్తు లోకానికి వచ్చనని, ఆయన కులాన్ని మార్చడానికి గాని, మతాన్ని మార్చడానికి కానీ రాలేదని జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెహెమ్యా రెడ్డివారి నాగరాజు, ఏసుకృపా మందిర సంఘ కాపరి నవీన్ కుమార్ తెలిపారు. అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీలోని యేసు కృపా మందిరంలో సంఘ కాపరి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించి, క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేశారు. లీనా డేబోరా, డి నా జాయిన్ ఆరాధన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సంఘ ప్రజలకు యేసు ప్రభువు శాంతి, సంతోషం, త్యాగం, ప్రేమ, కరుణకు తార్కాణంగా మనమంతా కులం, మతం, ప్రాంతం,అతీతంగా క్రిస్మస్ పర్వదినాన్నిజరుపుకుంటాము. క్రీస్తు జీవన గమనం, నేటికీ అందరికీ ఆచరణీయం. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, ఆకాశమంతటి సహనం, అవధుల్లేని త్యాగం, శాంతియుత జీవనం వంటివి మానవాళికి క్రీస్తు ఇచ్చిన మహోన్నత సందేశాలు. క్రీస్తు బోధనలు ఎప్పటికీ మనుషులందరినీ మంచి మార్గంలో నడిపిస్తాయి.క్రీస్తు సందేశాన్ని అర్థం చేసుకుని అంతా ఐకమత్యంతో మెలుగుతూ.. ఎదుటివారిని క్షమించే గుణాన్ని అలవరచుకోవాలి.లోక రక్షకుడు,సర్వోన్నతుడు, యేసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగ రోజును సంతోషంగా, ఆహ్లాదకర వాతావరణంలో సంతోషంగా జరుపుకున్నారు.నేను సత్యం గురించి, సాక్ష్యం ఇచ్చుటకు పుట్టితిని, సత్యం అనగా నేను లోకమునకు వెలుగై ఉన్నాను అనేకమంది ప్రజలు చీకటిలో ఉన్నారు. అందరినీ వెలుగులోకి నడిపించడానికి ఈ లోకానికి వచ్చాను, పాపులను రక్షించడానికి ఈ లోకానికి వచ్చాను, దుష్టనిక్రియలను లయం చేయడానికి ఈ లోకానికి వచ్చాను, ప్రతి మనిషిలోని దుష్టత్వమును తీసివేసి ఆశీర్వదించడానికి వచ్చాను, నేను కులాన్ని మార్చడానికి రాలేదు, మతాన్ని మార్చడానికి రాలేదు, మనుషుల యొక్క హృదయాన్ని మార్చడానికి వచ్చాను. నేను ప్రేమ స్వరూపిని, క్షమించువాడును అని ఏసుక్రీస్తు ప్రభువు చెప్పెన్నాన్ని తెలియజేశారు. అనంతరం దుస్తులు దుప్పట్లు పంపిణీ చేశారు.

# సిపిఐ 100 సంవత్సరాల సందర్భంగా స్థూప ఆవిష్కరణ

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ -సిపిఐ శతజయంతి ఉత్సవాల సభను జయప్రదం చేయండి



**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):**

రాప్తాడు నియోజకవర్గం రూరల్ మండల సమితి ఆధ్వర్యంలో మనీల గ్రామంలో ఘనంగా స్తూపావిష్కరణ చేశారు. గురువారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు డి జగదీష్ ఆవిష్కరించారు. అందులో భాగంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల శత జయంతి ఉత్సవాలను జనవరి 18వ తేదీ ఖమ్మంలో ఘనంగా జయప్రదం చేయాలని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి జగదీష్ జిల్లా సహాయ కార్యదర్శి సి మల్లికార్జున హాజరై మాట్లాడుతూ

**సామ్రాజ్యవాద బ్రిటిష్ పాలకుల నుండి దేశాన్ని విముక్తి**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ నెల 26న కాన్పూర్లో ఆవిర్భవించిందన్నారు. 2025 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని శతజయంతి ఉత్సవాలు నిర్వహించుకోబోతున్నదని పేర్కొన్నారు. నాటి నుండి నేటి వరకు దేశ సమైక్యత సమగ్రత కోసం సమరశీల పోరాటాలు చేస్తూనే ఉన్నదన్నారు. దేశ స్వాతంత్రం కోసం నిర్బంధాలను నిషేధాలను అరెస్టులు జైలు తుపాకి తూటాలను ఉరికంబాలలు లెక్కచేయకుండా జనంలో జైలలో పోరాటం చేసి రవి అస్తమించని సామ్రాజ్యవాద బ్రిటిష్ పాలకుల నుండి దేశాన్ని విముక్తి చేయడంలో అగ్రభాగాలు నిలిచిందని తెలిపారు. భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో ఎందరో వీరుల ప్రాణ త్యాగాలు అజరామర మైనవన్నారు.

**సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటాలు**

బ్యాంకుల జాతీయకరణ రాజాభరణాల రద్దు భూ సంస్కరణచట్టం సాధించిందన్నారు. కార్మికుల పనిగంటలు కనీస వేతన చట్టం, మహాత్మా గాంధీ.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం,సమ చార హక్కు చట్టం,విద్యా హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిందని సూచించారు. విద్యారంగా నిరుద్యోగ సమస్యలపై దళిత గిరిజన మహిళలు మైనారిటీల సమస్యలపై పరిరక్షణ కోసం వ్యవసాయ రంగా పరిరక్షణ కోసం ఆర్థిక రాజకీయ సామాజిక న్యాయం సమగ్ర సాధన కోసం అలుపెరగని పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. మహా ఘనత చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జనవరి 18 న చెరువు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలోసిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి రామకృష్ణ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి పద్మావతి అనంతపురం రూరల్ మండల కార్యదర్శి జి నరేష్ గిరిజన సమైక్య రాష్ట్ర కార్యదర్శి వైయల్ రామాంజనేయులు రైతు సంఘం జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి వన్నారెడ్డి అనంతపురం రూరల్ మండలం సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్ మన్నేల వెంకట్ రాముడు సూరి శారద నగేష్ రామాంజనేయులు అజయ్ ఓబులేసు వంశీ నారాయణస్వామి హరీష్ ఓబులయ్య శంకరయ్య రామకృష్ణ ఆంజనేయులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు ఏపీతదితరులు పాల్గొన్నారు.

# నేతన్న విగ్రహం ఏర్పాటుకు ఐక్యం అయిన చేనేతలు

## విగ్రహ ఏర్పాటుకు మహేసుల చంద్రశేఖర్ రూ.10 వేల ప్రకటించడం హర్షం వ్యక్తం చేసిన చేనేతలు




**అనంతపురం ప్రతినిధి,**
**డిసెంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):**

అనంతపురం జిల్లా కేంద్రంలో నేతన్న చేనేత విగ్రహం ఏర్పాటుకు చేనేత కులాల ఐక్యవేదిక కమిటీ సిద్ధమైందని ఏవి రమణ, డాక్టర్ వీరభద్రయ్య అన్నారు.గురువారం స్థానిక దేవాంగ భవనం నందు చేనేత కులాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ పద్మశాలి సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, తొగట వీర క్షత్రియ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనాల గోవింద ప్రసాద్ హాజరై మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో చేనేత కులాల ఐక్యమై, నేతన్న విగ్రహ ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం శుభ పరిణామమని తెలిపారు.జిల్లాలోని చేనేత కులాలు ఐక్యం కావడానికి ముందుకు వచ్చిన చేనేతలను ప్రశంసించారు.చేనేతలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగడానికి ఉన్న అవకాశాలన్నింటినీ సద్వినియోగం చేసుకుందామని అభిప్రాయపడ్డారు. స్థానిక ఎమ్మెల్యేలు,ఎంపీలు సహకారం చాలా అవసరం అని,వారిని కలిసి మన చేనేతల అభివృద్ధికి పాటుపడేలా కృషి చేస్తామని అన్నారు. నేత కళాకారులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల చేయూతను అందుకొని అభివృద్ధి సాధించేందుకు కృషి చేద్దామన్నారు.అనంతపురం జిల్లా చేనేత కులాల ఐక్యవేదిక ప్రతినిధి బృందం రాబోయే రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ ను కలవడం జరుగుతుందని తెలిపారు. చేనేత కళాకారులకు 200 యూనిట్లు, పవర్లూమ్స్ కు 500 యూనిట్లు ఉచిత విద్యుత్తు అమలుకు, నేతన్న భరోసా 25 వేల రూపాయలు,ఇల్లు లేని నిరుపేద చేనేత కళాకారులకు తక్షణం మంజూరు చేయించేందుకు, అర్హులైన వారందరికీ చేనేత పెన్షన్లను అమలు చేసే విధంగా, ముద్రా రుణాలను త్వరితగతిన బ్యాంకర్లతో మాట్లాడి అందేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అభ్యర్థించడం జరుగుతుందని తెలిపారు. చేనేత కులాల ఐక్యవేదిక కమిటీ నేతన్న చేనేత విగ్రహ కమిటీ నిర్మాణం స్క్రీనింగ్ కమిటీకి అప్పగించడం జరిగిందని, పదిమంది ఉన్న స్క్రీనింగ్ కమిటీకి చైర్మన్గా ఏవి రమణ గారిని నియమింపబడ్డారని తెలిపారు. స్క్రీనింగ్ కమిటీ త్వరలోనే కమిటీలను ప్రకటించడం జరుగుతుందని అన్నారు. నేతన్న చేనేత విగ్రహ ఏర్పాటుకు మహేసుల చంద్రశేఖర్ రూ.10 వేల రూపాయలను ప్రకటించడం అభినందనీయమని కొనియాడారు.అందరి సహాయ, సహకారాలు పొంది ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. చేనేత కులాల ఐక్యవేదిక సమావేశంలో దేవాంగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అంపాపతి కృష్ణమూర్తి, తొగటవీర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండి శ్రీనివాసులు,కుర్నిశాలి అధ్యక్షులు మహాదేవ ప్రసాద్, స్వకులశాలి సంఘం నాయకులు కృష్ణ మోహన్,పద్మశాలి సంఘం నాయకులు పుత్త ఎర్రిస్వామి, దేవరకొండ నరసింహులు, సదాశివ,సాయి ప్రసాద్,జొన్న రామయ్య,జొన్న నాగభూషణం, బండ రాజప్ప,మిద్దె నాగరాజు ఉమ్మడిశెట్టి రాదేయ్య,ఉద్యోగ సంఘం నాయకులు తాడూరు రామదాసు, ఉమామహేష్, వగ్గా రాజశేఖర్, భీమనపల్లి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# మనువాదలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాం

## రైతు కూలీ సంఘం సహాయ కార్యదర్శి కృష్ణ

### రాజ్యాంగం పట్ల కేంద్ర అనుసరిస్తున్న వైఖరిని తిప్పికొట్టాలి :పట్టణ ప్రజల సంఘం వీరనారప్ప

### అంటరానితనాన్ని నిర్మూలించాలి -ఫక్రుద్దీన్ డిమాండ్






**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):**దళితులను దేవాలయాల్లోకి రానీయకుండా ఉండటం అంటరానితనం పెంచి పోషిస్తున్న పరిస్థితిని నాటి కాలం నుండి ఉందని పేర్కొన్నారు. దళితులు అంటే అంటరాని వారిగా చూస్తున్న పరిస్థితుల్లో 1927 సంవత్సరమున డిసెంబర్ 25వ తేదీన మను స్మృతులను మహారాష్ట్ర నాగపూర్ లో వేలాదిమంది ప్రజల సమక్షంలో దహనం చేయడం జరిగిందని సూచించారు. గురువారం అఖిలభారత రైతు కూలి సంఘం, పట్టణ పేదల సంఘం ఆధ్వర్యంలోఅనంతపురం నగరంలోని టవర్ క్లాక్ దగ్గర మను ధర్మ శాస్త్ర ప్రతులను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం సహాయ కార్యదర్శి కృష్ణ, పట్టణ ప్రజల సంఘం వీరనారప్ప, ఫక్రుద్దీన్ మాట్లాడుతూ

**ఇవాళ ఎక్కడ చూసినా దళితులపైన దాడులు:** మను ధర్మ శాస్త్రం చెప్పిన విధంగా దళితులు చదువుకు దూరంగా ఉండాలని, మహిళలు చదువుకోకూడదని అంటరానితనం పెంచి పోషిస్తూ సందర్భంలోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో ఆలోచనలు చేసి మనువాదలకు వ్యతిరేకంగా పోరాటం నిర్ణయం తీసుకున్నారన్నారు. అయితే ఇవాళ ఎక్కడ చూసినా దళితులపైన దాడులు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం పక్కన పెట్టాలని ఆలోచిస్తున్న ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నిర్ణయం వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు.

**ఎస్సీ ఎస్టీల పైన దాడులు ఆపాలి:** మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేయకూడదని మణిపూర్ లో బిజెపి పాలిత ప్రాంతమైన రిజర్వేషన్ పేరుమీద మోహిత కుకీల మధ్య గొడవ పెట్టడం జరిగిందని ఆ గొడవలో దాదాపు 200 మంది చనిపోవడం జరిగిందని తక్షణమే ఎస్సీ ఎస్టీల పైన దాడులు ఆపాలని చెప్పేసి మనస్మృతులను దహనం చేయడం జరిగిందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పట్టణ పేదల సంఘం ఉపాధ్యక్షుడు జిల్లా కార్యదర్శి భాషా ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి రాయుడు కమిటీ సభ్యులు సంజప్ప కమిటీ సభ్యులు మున్నా నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసినారు రాబోయే కాలంలో దళితుల విద్య కోసమై సామాజిక ఆర్థిక కోణంలో బలమైన ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న అక్కాన్ పల్లి సర్పంచ్ మధుమతి వర్మ.



**అందోల్ డిసెంబర్ 25( రిపబ్లిక్ న్యూస్)** అందోల్ మండలంలోని ఆక్సన్ పల్లి గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సర్పంచ్ మధుమతి వర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మధుమతి వర్మ మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినం ప్రేమ, సోదర భావం, శాంతి సందేశాన్ని అందరికీ గుర్తు చేస్తుందన్నారు. చర్చిలో సర్పంచ్ మధుమతి వర్మ దంపతులకు శాలువతో క్రిస్టియన్ సోదరులు సన్మానించారు .అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో, పరస్పర గౌరవంతో జీవించాలన్నదే ఈ పండగ సారాంశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆక్సన్ పల్లి మధుమతి వర్మ క్రిస్టియన్ సోదరులు , తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం కృషి చేయండి

## నూతన చైర్మన్ బల్లా పల్లవికి ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన

## పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేని గజమాలతో సత్కరించిన బల్లా పల్లవి

## పల్లవిని కూడా సత్కరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి





**అనంతపురం సంక్షేమం, డిసెంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా పనిచేయాలని నూతన చైర్ పర్సన్ బల్లా పల్లవికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురం మార్కెట్ యార్డ్ ఛైర్ పర్సన్ గా నియమితులైన బల్లా పల్లవి, ఆమె భర్త బల్లా సురేష్ అర్బన్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటిని మర్యాదపూర్వకంగా కలిశారు. భారీ గజమాలతో ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పల్లవిని శాలువాతో ఎమ్మెల్యే సత్కరించారు. తనకు ఈ అవకాశం వచ్చేలా చేసినందుకు బల్ల పల్లవి ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ ఛైర్ పర్సన్ అన్నది రైతులకు సేవ చేసే ఒక అదృష్టమని ఇలాంటి అవకాశం కొందరికి మాత్రమే వస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. మార్కెట్ యార్డ్ లో రైతులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు పంట ఉత్పత్తులను అమ్ముకునే విధంగా అన్ని ఏర్పాట్లు ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సరిపుటి రమణ, మణికంఠ బాబు, నారాయణస్వామి యాదవ్, లక్ష్మీనాయుడమ్మ, పులభాష తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ పండగ సంబరాల్లో పాల్గొన్న చౌటకుర్ గ్రామ సర్పంచ్ పర్కల రామ్ రెడ్డి





**ఆందోల్ ప్రతినిధి డిసెంబర్ 25 ( రిపబ్లిక్ న్యూస్ )** చౌటాకుర్ మండలం చౌటాకుర్ గ్రామంలో క్రిస్మస్ పండగను పురస్కరించుకొని చర్చి ఆవరణలో నిర్వహించిన క్రిస్మస్ సంబరాలకు ముఖ్యఅతిథిగా హాజరై తను మాట్లాడు ఏసుక్రీస్తు జన్మదినోత్సవమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరు కుల మతాలకు అతీతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం చాలా సంతోషంగా భావించారు ఏసుక్రీస్తు జన్మదినాన్ని క్రైస్తవులు జరుపుకునే క్రిస్మస్ ను ఎంతో పవిత్రంగా భావిస్తారు క్రీస్తు కరుణామయుడు గా దయామయుడుగా ఆయన అందరి ఆరాధనలు అందుకుంటున్నారని అదేవిధంగా సాటి మనుషుల పట్ల ప్రేమ నిస్సహాయుల పట్ల కరుణ శత్రువుల పట్ల క్షమ ఆకాశమంతటి సాహసం అవధులు లేని త్యాగం శాంతియుత సహజీవనం శత్రువుల పట్ల క్షమాగుణం కలిగి ఉండటమే ఏసుక్రీస్తు అందరికీ ప్రబోధించారని ఇదేవిధంగా మనందరం కలిసి మెలిసి ఉండాలని ఆయన కొనియాడరాని ఆయన అన్నారు.

# కొన్యాల్ పాస్టరెట్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు







**హత్నూర :25 డిసెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్ )** కొన్యాల లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిపారు యేసు ప్రభువు లోక రాక్షకూడని యేసు జన్మదినం తో క్రిస్టియన్ యవొత్తు ప్రపంచంలో సంబురాలు జరుపుకుంటున్నారని కొన్యాల్ పాస్టరెట్ రెవరెండ్ అమూర్తయ్య పేర్కొన్నారు కొన్యాల గ్రాములో వున్నా సి ఎస్ ఐ ప్రార్ధన మందిరంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రిస్మస్ వేడుకలను సంఘ పేదల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు క్రిస్మస్ వాక్య సందేశాన్ని రెవరెండ్ పాస్టర్ అమూర్తయ్య మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రభువు మానవుల పాపములను క్షమించుట నిమిత్తం పరలోకం నుండి భూలోకనికి దిగివచ్చదన్నారు మరియా గర్భంలో ప్రసవ దినములో నుండి యెరూషలేములోని భేతలేహేము పట్టణంలో సత్రంలో స్థలం లేనందున శిశువును పశుల తొటలో పరుండా పెట్టిరి అని తెలియజేశారు అయన పేరే ప్రభువైన క్రీస్తు అని తెలిపారు యేసు పుట్టుకతో పెద్ద ఎత్తున కాంతి ప్రకశింపచ్చేసింది అన్నారు పిల్లల డ్యాన్స్ ఆటలు చాలా ఆకట్టుకున్నాయి ఒక కోడిని ర్యకం సురేష్ 5650/- రూపాయలకు కొనడం జరిగింది మందిరానికి వచ్చిన బంధువులు చాలా సంతోషం వ్యకం చేశారు

# శ్రీశైలం టోల్ గేటు వద్ద మద్యం,మాంసం పట్టివేత

**శ్రీశైలం,డిసెంబర్25:**కొంతమంది దుర్మార్గులు పరమ పవిత్రమైన శ్రీశైల పుణ్యక్షేత్ర పరిధిలో తప్పుడు పనులు చేయడానికి సిద్ధమయ్యారు. భారీగా మాంసం, మద్యాన్ని క్షేత్ర పరిధిలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. టోల్ గేట్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిని చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాసరావు పట్టుకున్నారు. శ్రీశైలం టోల్ గేట్ వద్ద చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాసరావు సిబ్బందితో కలిసి ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే రెండు వందల కేజీల మాంసాహారం పట్టుబడింది. చికెన్, మటన్‌తో పాటు మద్యం కూడా పట్టుబడింది. కొందరు స్థానికులు వీటిని క్షేత్ర పరిధిలోకి తీసుకెలుతుండగా సెక్యూరిటీ సిబ్బందికి పట్టుబడ్డారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మద్యం, మాంసంతో పట్టుబడిన బైకులను సెక్యూరిటీ అధికారులు స్టేషనుకు తరలించారు.

# హిందు ధర్మం లేకపోతే ఈ ప్రపంచం లేదు









**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలో స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో హిందు సమ్మేళనం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రుద్ర నాగరాజు స్వామి, పాటిల్ శైలజ , ఆర్ ఎస్ ఎస్ జిల్లా కార్యవాహ దేవరకొండ గిరిధర్, అశోక్ రెడ్డి, నరేంద్ర, మల్లికార్జున రెడ్డి, కిషోర్ నాయుడు,యోగా రవి,చంద్ర శేఖర్,శ్రీధర్ పాల్గొన్నారు.

**రామ మందిరం కోసం లక్ష మంది పైగా స్వయం సేవకులు**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘం గత వంద సంవత్సరాలుగా ఈ దేశం సంస్కృతి ఆచారాల కోసం నిరంతరం శ్రమిస్తున్నటువంటి ప్రపంచంలోనే ఏకైక స్వచ్ఛంద సంస్థ అని పేర్కొన్నారు. భారతదేశంలో రాష్ట్రీయ స్వయంసేవ సంఘం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నడుస్తున్నాయని తెలియజేశారు. అందులో భాగంగా అయోధ్య రామ మందిరం కోసం లక్ష మంది పైగా స్వయం సేవకులు ప్రాణాధ్యానం చేశారని సూచించారు. ఈ దేశంలో విపత్కర పరిస్థితుల్లో వరదలు వచ్చినప్పుడు రాష్ట్రీయ స్వయం సేవకులు ముందు ఉండి సేవా కార్యక్రమాలు చేశారని ఎటువంటి స్వార్థం లేకుండా దేశంకోసం నిస్వార్థం సేవా చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మనువాదాన్ని ఖండిద్దాం

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం -దళిత ప్రజా సంఘాలు డిమాండ్





**అనంతపురం ప్రతినిధి, డిసెంబర్ 25, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలో డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మనుస్మృతి దగ్ధం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యస్ సి, ఎస్టి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి , సిపిఐ (యమ్ యల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి వేమన , కె యన్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు మాట్లాడుతూ

**రాజ్యాంగ విలువలపై దాడి**

ఇది భారత రాజ్యాంగాన్ని, సమానత్వాన్ని, సామాజిక న్యాయాన్ని కించపరుస్తున్న మనువాద భావజాలానికి వ్యతిరేకంగా సాగుతున్న ప్రజాస్వామ్య నిరసనలో భాగం. మనుస్మృతి అనేది శతాబ్దాలుగా దళితులు, ఆదివాసీలు, మహిళలు మరియు వెనుకబడిన వర్గాలపై వివక్షను, అణచివేతను, బానిసత్వాన్ని మోపిన క్రూరమైన గ్రంథం. అలాంటి మనువాద ఆలోచనలనే ఈరోజు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బహిరంగంగానూ, పరోక్షంగానూ ప్రోత్సహిస్తూ రాజ్యాంగ విలువలపై దాడి చేస్తోంది. డా. బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాస్తూ, కులవ్యవస్థను మరింత బలోపేతం చేసే విధానాలను బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తోంది. రిజర్వేషన్లను నిర్వీర్యం చేయడం, దళితులపై దాడులు పెరుగుతున్నా మౌనం పాటించడం, మనువాద శక్తులకు రక్షణ కల్పించడం ఈ ప్రభుత్వ దళిత వ్యతిరేక ధోరణికి నిదర్శనాలు.

**అంబేద్కర్ ఆశయాలను అమలు చేయాలని దళిత ప్రజా సంఘాలు డిమాండ్**

మనుస్మృతి దగ్ధం కార్యక్రమం ద్వారా దళిత ప్రజలు తమ ఆగ్రహాన్ని, నిరసనను ప్రజాస్వామ్యబద్ధంగా వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక ప్రతీకాత్మక చర్య కాదు %–% ఇది మనువాదానికి, కులపీడనకు వ్యతిరేకంగా సాగుతున్న దీర్ఘకాల పోరాటానికి సంకేతం. బీజేపీ ప్రభుత్వం వెంటనే మనువాద భావజాలాన్ని ప్రోత్సహించే విధానాలను విరమించుకోవాలి. భారత రాజ్యాంగాన్ని గౌరవించి, సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే అంబేద్కర్ ఆశయాలను అమలు చేయాలని దళిత ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మనువాదానికి వ్యతిరేకంగా, రాజ్యాంగ రక్షణ కోసం దళిత ప్రజల పోరాటం ఆగదని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో కుల నిర్మూలన పోరాటం సమితి నాలప్ప రెడ్డి, ఓబులయ్య, దళిత విముక్తి పెద్దన్న, పి కె యమ్ చంద్రప్ప, విజయ్, ఐ ఎఫ్ టి యు నగర్ అధ్యక్షుడు దావీదు, ఓ పి డి యార్, ప్రకాష్, ఆంజనేయులు, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్ ఇంక్రిమెంట్ పై తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం

## -తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ టీచర్స్ సంఘం హర్షం





**రాయికల్ పట్టణం డిసెంబర్25( రిపబ్లిక్ న్యూస్)**

తొమ్మిది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న అధ్యాపకుల సమస్యకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కడారు సురేందర్ రెడ్డి కృషితో పరిష్కారం

ప్రభుత్వ జూనియర్ అధ్యాపకులు పిహెచ్.డి. మరియు ఎం.ఫిల్. అర్హతలతో పదోన్నతిపై ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా నియామకమైనప్పుడు ఇవ్వాల్సిన అడ్వాన్స్ ఇంక్రిమెంట్లపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పిహెచ్.డి. మరియు ఎం.ఫిల్. విద్యార్హతలతో అసిస్టెంట్ ప్రొఫెసర్లు గా డిగ్రీ కళాశాలలో పదోన్నతి పొందిన జూనియర్ అధ్యాపకులకు కూడా నేరుగా నియామకం పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లతో సమానంగా ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు ఇవ్వాల్సిందేనని ప్రభుత్వం తేల్చి చెప్పింది

అడ్వాన్స్ ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో గత తొమ్మిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది ఇప్పటివరకు కొందరు అధికారుల అవగాహన రాహిత్యం కారణంగా పదోన్నతిపై నియమితులైన అసిస్టెంట్ ప్రొఫెసర్లను ప్రవేశస్థాయి నియామకంగా పరిగణించకూడదన్న తప్పుడు అభిప్రాయం నెలకొనడంతో పిహెచ్.డి. మరియు ఎం.ఫిల్. అడ్వాన్స్ ఇంక్రిమెంట్లు నిలిపివేయబడ్డాయి దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది అర్హులైన అధ్యాపకులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు

ఈ అంశాన్ని తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ టి.జి.సి.జి.టి.ఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కడారు సురేందర్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి బలంగా తీసుకెళ్లారు. సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు, యు.జి.సి. నిబంధనలు, జి.ఒ.మ్స్.నా%శీ%.14 తేది 20.02.2010 లోని అనుబంధం%–××% అంశంను లోతుగా విశ్లేషిస్తూ పదోన్నతిపై నియమితులైన అసిస్టెంట్ ప్రొఫెసర్లను కూడా ప్రవేశ స్థాయి అసిస్టెంట్ ప్రొఫెసర్లుగానే పరిగణించాల్సిందిగా స్పష్టమైన వాదనలు వినిపించారు

వారు చేసిన నిరంతర పోరాటం, ప్రాతినిత్యాలు, అధికారులతో జరిగిన చర్చల ఫలితంగా ప్రభుత్వం ఈ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి కళాశాల కమీషనర్ 2016 లో జారీ చేసిన సర్క్యులర్ ఆదేశాలను ఉపసంహరించుకుంటూ, పదోన్నతిపై అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా నియమితులైన వారికి కూడా పిహెచ్.డి. మరియు ఎం.ఫిల్. అడ్వాన్స్ ఇంక్రిమెంట్లు నేరుగా నియామకం పొందిన వారితో సమానంగా మంజూరు చేయడానికి అనుమతి ఇచ్చింది ఈ జటిలమైన అంశాని సాధించడంలో అహర్నిశలు కృషి చేసిన టి.జి.సి.జి.టి.ఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కడారు సురేందర్ రెడ్డికి సంఘం శాతవాహన విశ్వవిద్యాలయం కోఆర్డినేటర్ డా. కె. మల్లారెడ్డి, మంచిర్యాల జిల్లా ప్రెసిడెంట్ డా తన్నీరు సురేష్, కార్యదర్శి కిషోర్ కుమార్ , ప్రాథమిక సభ్యులు డా సంతోష్, కరీంనగర్ సభ్యులు , ఎం. సత్యప్రకాష్, తోట మహేష్ మరియు జగిత్యాల జిల్లా ప్రాథమిక సభ్యులు డా రాజ్ కుమార్, పడాల తిరుపతి తదితరులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కొందరు అధికారుల అవగాహన రాహిత్యం వల్ల తొమ్మిది సంవత్సరాలుగా ఇబ్బంది పెట్టిన ఈ సమస్య, సంఘం చేసిన నిరంతర ప్రయత్నాల వల్లే పరిష్కారం అయ్యిందని వారు పేర్కొన్నారు

ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆర్థికంగా లబ్ధి పొందడమే కాకుండా పరిశోధనలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని, ఉన్నత విద్యా రంగంలో ఇది ఒక సానుకూల మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ

### నిశాంత్‌రావు ఆర్థిక లావాదేవీలపై ఆరా

హైదరాబాద్,డిసెంబర్25: ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ కొనసాగుతోంది. రాధాకిషన్‌రావు, తిరుపతన్న, శ్రవణ్‌రావును సిట్ అధికారులు విచారిస్తున్నారు. రెండ్రోజుల క్రితమే ప్రణీత్‌రావు, ప్రభాకర్‌రావును కలిపి విచారించిన అధికారులు.. ప్రభాకర్‌రావు కుమారుడు నిశాంత్‌రావు ఆర్థిక లావాదేవీలపై కూడా ప్రశ్నించారు. ప్రభాకర్‌రావు కస్టోడియల్ విచారణ ముగియనుండటంతో ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో దక్కన్ కిచెన్ యజమాని నందకుమార్‌ను కూడా సిట్ విచారించింది. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో నందకుమార్ గతంలో అరెస్టయ్యారు. ఫోన్‌ట్యాపింగ్ కారణంగా ఎమ్మెల్యేల కొనుగోలు అంశం తెరపైకి వచ్చింది. దీంతో నందకుమార్ వాంగ్మూలాన్ని సిట్ రికార్డు చేసింది.

-------

# తిరుమల కొండకు పోటెత్తిన భక్తులు

### దర్శనానికి 30 గంటల సమయం



తిరుమల,డిసెంబర్25: తిరుమల కొండ భక్తులతో కిటకిటలాడుతోంది. వరుస సెలవుల నేపథ్యంలో శ్రీవారిని దర్శించుకునేందుకు జనం భారీగా తరలివచ్చారు. దీంతో శ్రీవారి సర్వదర్శనానికి 30 గంటల సమయం పడుతోంది. వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు, నారాయణగిరి షెడ్లు భక్తులతో నిండిపోయాయి. శిలాతోరణం క్యూలైన్ వరకు భక్తులు వేచి ఉన్నారు. అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద సర్వదర్శనం (ఎస్ఎస్‌డీ) టోకెన్ల కోసం రద్దీ నెలకొంది. కోటా పూర్తికావడంతో అధిక సంఖ్యలో భక్తులు టోకెన్ల కోసం ఒక్కసారిగా ఎగబడటంతో విధుల్లో ఉన్న పోలీసు, తితిదే సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమై పరిస్థితి అదుపు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. టోకెన్ల కోటా పూర్తయిందని తితిదే సిబ్బంది ప్రకటించడంతో.. భక్తులు తిరుమలకు పయనమయ్యారు. మరో వైపు తిరుమలకు వెళ్లేందుకు భక్తులు సొంత వాహనాల్లో తరలి రావటంతో అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహనాల రద్దీ అమాంతం పెరిగిపోయింది. అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద భద్రతా సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలిస్తుండటంతో వాహనాల తనిఖీకి కొంత సమయం పడుతోంది. అలిపిరి ముఖద్వారం వరకు వాహనాలు బారులు తీరడంతో రద్దీని నియంత్రిస్తున్నారు.

---------

# నల్గొండ జిల్లా బీజేపీలో భగ్గుమన్న విభేదాలు

### సర్పంచ్‌లకు సన్మానం విషయంలో వివాదం

### పరస్పరం దాడులకు తెగించిన ఇరు వర్గాలు

నల్గొండ,డిసెంబర్25: నల్గొండ జిల్లాలో బీజేపీ లో విభేదాలు భగ్గుమన్నాయి. రెండు వర్గాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. జిల్లాలో పార్టీ తరఫున గెలిచిన 17 మంది సర్పంచ్‌లకు సన్మానం చేసే విషయంలో తలెత్తిన వివాదం ఘర్షణకు దారి తీసింది. ఈ క్రమంలో బీజేపీ నేత పిల్లి రామరాజుపై ఓ వర్గం దాడి చేసింది. దాంతో జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డిపై మరో వర్గం దాడికి పాల్పడింది. ఈ ఘర్షణ గురించి తెలిసి బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. అదేవిధంగా పోలీసులు కూడా అక్కడ భారీగా మోహరించారు. మరోవైపు ఈ కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులు, ఫొటోగ్రాఫర్ల కెమెరాలను కొందరు నేతలు లాక్కుని డేటాను డిలీట్ చేశారు. అందుకు నిరసనగా జర్నలిస్టులు బీజేపీ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. ఈ క్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు క్షమాపణ చెప్పడంతో జర్నలిస్టులు ఆందోళన విరమించారు.

# పిన్నెల్లి సోదరులకు 7 వరకు రిమాండ్ పొడిగింపు


### వర్చువల్‌గా విచారించిన న్యాయమూర్తి



పల్నాడు,డిసెంబర్25:
జంట హత్యల కేసులో వైసీపీ నేతలు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో పాటు ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డికి జనవరి 7 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ జూనియర్ సివిల్ జడ్జి ఆదేశాలు జారీ చేశారు. గురువారం నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న వీరిని మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ వర్చువల్‌గా విచారించారు. అనంతరం వారి రిమాండ్‌ను పొడిగించారు. 025 మే 24న పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన టీడీపీ నేతలు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావులు దారుణ హత్యకు గురయ్యారు. ఈ హత్యలపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో ఏ6గా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఏ7గా పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ఉన్నారు. తమకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ పిన్నెల్లి సోదరులు హైకోర్టును ఆశ్రయించారు. అందుకు హైకోర్టు నిరాకరించింది. దీనిని సవాల్ చేస్తూ.. వీరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి ముందస్తు బెయిల్‌పై కోర్టులో విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఇరువైపులా వాదోపవాదాలు జరిగాయి. అనంతరం పిన్నెల్లి సోదరులు కోర్టులో లొంగిపోయేందుకు సుప్రీం కోర్టు రెండు వారాల గడువు విధించింది. డిసెంబర్ 11న చివరి రోజు కావడంతో.. ఆ రోజు మాచర్ల జూనియర్ సివిల్ కోర్టులో లొంగిపోయారు. అనంతరం వారికి న్యాయమూర్తి రిమాండ్ విధించారు. దాంతో వారిని నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ రిమాండ్ నేటితో అంటే డిసెంబర్ 25తో ముగియనుంది. దాంతో వారిని వర్చువల్‌గా కోర్టులో హాజరుపరిచారు. దీంతో మరో 14 రోజుల పాటు వారికి కోర్టు రిమాండ్ విధించింది.

---------------

# గిరిజన విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల విడుదల




అమరావతి,డిసెంబర్25: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త చప్పింది. గిరిజన విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు విడుదల చేసింది ప్రభుత్వం. దీనిపై రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థులకు సంబంధించిన పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల విషయంలో గత ప్రభుత్వ కాలంలో పెండింగ్‌లో ఉన్న బకాయిలను ఇప్పటికే కూటమి ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు. ఇప్పుడు తాజాగా 2025-26 విద్యా సంవత్సరంలో ప్రస్తుతం అర్హులైన విద్యార్థులకు నిధులను విడుదల చేసినట్లు చెప్పారు. ఇప్పటి వరకు మొత్తం రూ.100.93 కోట్లు విడుదల చేశామని.. దీని ద్వారా 59,297 మంది విద్యార్థులకు లబ్ది చేకూరేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ పక్రియ ద్వారా గిరిజన విద్యార్థుల విద్య నిలకడగా, సానుకూలంగా, సంతృప్తికరంగా, భయం లేకుండా కొనసాగేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పష్టం చేశారు.

----------

# మాల సర్పంచులు అభివృద్ధికి బాటలు అన్న పేరును తీసుకురావాలి

### -గ్రామల అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్లాలి.





**తలమడుగు 25 డిసెంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** తలమడుగు మండల కేంద్రంలో ఇటీవల జిల్లా వ్యాప్తంగా నూతనంగా ఎన్నికయిన సర్పంచులకు, ఉపసర్పంచులకు తలమడుగు మండలం మాల సంక్షేమ సంఘం శాఖ ఆద్వర్యంలో తలమడుగు మండల కేంద్రంలో ఘనంగా నూతనంగా ఏర్పడిన మాల సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తలమడుగు మండల అధ్యక్షులు క్రాంతి కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మాల సర్పంచ్ సభ్యులందరూ తమ తమ గ్రామాలను ఇతర గ్రామాలకు ఆదర్శంగా ఉండే విధంగా గ్రామాలను అభివృద్ధి పతంలో నడపాలని, మన మాల ఖ్యాతిని పెంచాలని, రాజకీయంలో మాల సభ్యులు ప్రముఖ పాత్ర పోషించాలని, అంబేద్కర్ గారు చూపిన బాటలో అందరూ నడవాలని ఆయన అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి గజానన్,అంబేద్కర్ సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు అల్లూరి.భూమన్న, ఎస్సీ, ఎస్టి, ఆదిలాబాద్ జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ అయిండ్ల.శశికాంత్, అర్ష.దేవిదాస్, ప్రభుదాస్, బొంకటి. సుభాష్, అర్ష.రమేశ్, ఎల్పుల.భూమన్న, యాసంత్. నారాయణ, కుమ్మరి. సత్యనారాయణ, బత్తుల. విశ్వంబర్,తలమడుగు గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి ముత్యాల.రవి, కాడే.శ్రీనివాసు, నేతుల.గంగన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నలో అంబరాన్నంటిన క్రిస్మస్ సంబరాలు .

### గ్రామంలో కుల మతాలకు అతీతంగా క్రిస్మస్ వేడుకలు .

### క్రిస్మస్ పండుగ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకోవడం చాలా ఆనందకరంగా ఉంది .




**పొన్న 25 డిసెంబర్ (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** సిరికొండ మండలం పొన్న గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. రోజంతా భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు జరిగాయి. గ్రామంలో ఉన్న ప్రజల కుల మతాలకు అతీతంగా పొన్న దక్షిణ ఇండియా సంఘం చర్చి లో అందరూ కేక్ కట్ చేసి, గ్రామంలో ఉన్న పెద్దలు సీట్లు పంచుకొని వేడుకను జరుపుకున్నారు. క్రిస్మస్ వేడుకను పొన్న గ్రామ ప్రజలు అందరు శాంతియుతంగా జరుపుకోవాలని సిరికొండ ఎస్సై పూజ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఎస్ఐ చర్చ్ ఫాదర్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు పుట్టినరోజును పొన్న గ్రామంలో ఉన్న గ్రామ పెద్దలు, యువకులు, స్త్రీలు, ఇతర గ్రామాల నుంచి వచ్చిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. క్రిస్మస్ అంటే ఒక ప్రాంతానికి సంబంధించిన పండగ కాదు, ప్రపంచ మానవాళి శాంతియుతంగా జీవించాలి అనే మంచి సందేశం చెప్పడానికి క్రీస్తు జన్మించిన రోజును క్రిస్మస్ గా ప్రపంచ దేశాలలో జరుపుకుంటారని, శాంతి, ప్రేమ, ప్రతి మానవుడు అవలంబించినప్పుడు అదే క్రిస్మస్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న పెద్దలు బగునూరే. మాధవ్ పటేల్, చౌహాన్ కిషన్ పటేల్ కేక్ కట్ చేసి స్వీట్లు అందరికీ పంచి ఆనందం వ్యక్తం చేశారు. ఈ



కార్యక్రమంలో గ్రామస్తులు, బంధువులు, ఇతర గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో క్రిస్మస్ శోభ

**(మొదటి పేజి తరువాయి)**
తెలుగు రాష్ట్రాల్లోని చర్చి ప్రాంగణాలు ఆధ్యాత్మిక సందేశాలతో మార్మోగాయి. 'శాంతి, ప్రేమ, సోదరభావం' అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఈ కార్యక్రమం సాగింది. క్రిస్మస్ వేడుకల ప్రారంభ ఆరాధనకు తెలుగు రాష్ట్రాల్లోని పలు చర్చిలకు క్రైస్తవులు భారీగా తరలివచ్చారు. పులివెందుల చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో వైఎస్ జగన్ తన కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సతీమణి భారతి, తల్లి విజయమ్మ ఈ ప్రార్థనల్లో పాల్గొన్నారు. అలాగే మెదక్ చర్చిలో ఏటా ప్రత్యేక ప్రార్థనలు జరుగతాయి. గురువారం ఉదయం నిర్వహించిన మొదటి ఆరాధనకు చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసి పోవడంతో బయట ప్రాంగణంలో కూడా భక్తులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇందుకు అనుగుణంగా చర్చిల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. చర్చి ప్రాంగణాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అద్భుతంగా అలంకరించారు. చర్చి ప్రధాన ద్వారాలను విద్యుత్ కాంతులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చర్చిల ప్రాంగణాలు విద్యుత్ దీపాలతో మెరిసిపోతూ భక్తులను ఆకట్టుకున్నాయి. మెదక్‌లోని ప్రసిద్ధ సీఎస్ఐ చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. చర్చి చుట్టూ శిలువ ఊరేగింపు, ప్రత్యేక ప్రార్థనలతో వేడుకలు ఆరంభించారు. మొదటి ఆరాధనకు భక్తులు భారీగా పాల్గొన్నారు. దైవ సందేశాన్ని ఇన్‌చార్జి బిషప్ రెవరెండ్ రూబిన్ మార్క్ వినిపించారు. ఆయన ప్రసంగంలో ఏసు క్రీస్తు జన్మ వెనుక ఉన్న అసలు సందేశాన్ని వివరించారు. ప్రేమ, క్షమ, త్యాగం, మానవత్వం వంటి విలువలు ఈ ప్రపంచానికి ఎంత అవసరమో ఆయన తన ఉపన్యాసంలో స్పష్టంగా చెప్పారు. సమాజంలో పెరుగుతున్న ద్వేషం, అసహనం మధ్య క్రిస్మస్ పండుగ మనకు శాంతి మార్గాన్ని చూపుతుందని ఆయన పేర్కొన్నారు. ఇకపోతే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వేడుకలు వైభవంగా సాగాయి. విజయవాడ గుణదల మేరీమాత చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వివిధ రంగు రంగుల విద్యుత్ కాంతులతో చర్చి ప్రాంగణం శోభాయమానంగా ఉంది. క్రిస్మస్ వేడుకలకు క్రైస్తవులు భారీగా తరలివచ్చారు. చర్చిలన్నీ విద్యుత్ దీపాలతో అలంకరించి, ప్రత్యేక ప్రార్థనలతో సందడిగా మారాయి. ఈ వేడుకలు జిల్లాలో శాంతి, సంతోష వాతావరణాన్ని తీసుకువస్తాయని క్రైస్తవులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చర్చి లోపల కూడా ప్రత్యేక అలంకరణలు చేపట్టారు. ఏసు క్రీస్తు జన్మ ఘట్టాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక ఏర్పాటు చేశారు. పండుగ వాతావరణంలో పిల్లల సందడి చర్చికి మరింత శోభను తీసుకువచ్చింది. పేదలకు ఆహార పంపిణీ, అవసరమైన వారికి సహాయం వంటి సేవా కార్యక్రమాలను కూడా చర్చి ఆధ్వర్యంలో చేపట్టనున్నారు. సికింద్రాబాద్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. భారీగా క్రైస్తవులు తరలి రావడంతో భద్రతా ఏర్పాట్లను కూడా కట్టుదిట్టం చేశారు. చర్చి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్వచ్ఛంద సేవకులు సహాయం అందించారు. హైదరాబాద్ నగరవ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి.



సిటీలోని పలు చారిత్రాత్మక చర్చ్‌లలో క్రిస్టియన్స్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. క్రైస్తవుల రాకతో మియపూర్ కల్వరి టెంపుల్ కిటకిటలాడింది. కల్వరి టెంపుల్‌లో ఈ ఒక్కరోజే 5 లక్షల మందికి పైగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. సికింద్రాబాద్, అబిడ్స్‌లోని చారిత్రాత్మక చర్చ్‌లలో తెల్లవారుజాము నుంచే క్రిస్మస్ సందడి నెలకొంది. మంచిర్యాల జిల్లాలోని మందమర్రి, రామకృష్ణపూర్ సీఎస్ఐ, సీయోను, పెంతేకొస్తు చర్చ్‌లలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవులందరికీ క్రిస్టమస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.









# జనసేన పార్టీలో "గురు"తర బాధ్యత

**మా రాసు గురు బాబుకు కీలక బాధ్యతల్ని అప్పగించనున్న అధిష్టానం?**

## నంద్యాల జనసైనికులలో ఉరిమే ఉత్సాహం
## జనసేన పార్టీ రాష్ట్ర నాయకులతో గురుబాబుకు కీలక పదవి పై భరోసా

**నంద్యాల బ్యూరో డిసెంబర్ 25 (రిపబ్లిక్ న్యూస్):**

జనసేన పార్టీ రాష్ట్రవ్యాప్తంగా పార్టీని సంస్థాగతంగా బలపరచడానికి అధినేత పవన్ కళ్యాణ్ తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుండి జనసేన పార్టీ ఆవిర్భావం నుండి పనిచేస్తున్న క్రియాశీలక సభ్యులతో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు సూచనలు, సలహాలు అందుకుంటున్నారు.నంద్యాల జనసేన పార్టీ నాయకులు మారాసు గురుబాబు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాం తాళ్లూరి ని,ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కళ్యాణం శివ శ్రీనివాసరావు కేకే, జనసేన పార్టీ ఎమ్మెల్సీ హరిప్రసాద్, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ చలనచిత్ర కళ శాఖ రాష్ట్ర మంత్రివర్యులు కందుల దుర్గేష్ గార్లను ప్రత్యేకంగా మర్యాదపూర్వ కంగా

బుధవారం కలవడం జరిగింది.నంద్యాల జిల్లాలో జనసేన పార్టీ బలపడడానికి త్వరలో నియమిస్తున్న కమిటీలపై గురు బాబు తో రాష్ట్ర నాయకులు అభిప్రాయం తీసుకోవడం జరిగింది.పార్టీ ఆవిర్భావం నుండి పనిచేసిన నాయకుల వివరాలను, జనసేన కార్యకర్తల బాగోగులను ఆరా తీసినట్లు సమాచారం అంతేకాకుండా జనసైనికులకు నిత్యం అందుబాటులో ఉంటూ, తనదైన సేవా కార్యక్రమాలతో పట్టణంలో ప్రజలలో ఎంతో గుర్తింపు పొంది, అందరితోనూ కలిసిపోయే మనస్తత్వం ఉన్న గురు బాబుకు జిల్లాలో కీలక పదవి ఇవ్వనున్నట్లు భరోసా ఇచ్చినట్లు జనసైనికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గురు బాబు వంటి కష్టపడే జన సైనికులకు పట్టం కడితే రానున్న మున్సిపాలిటీ ఎన్నికలలో జిల్లాలో జనసేన సత్తా చాటుతుందని పార్టీలో సీనియర్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



జనసేన పార్టీ ఎమ్మెల్సీ హరిప్రసాద్‌తో



పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ చలనచిత్ర కళ శాఖ రాష్ట్ర మంత్రివర్యులు కందుల దుర్గేష్‌తో ,...

జనసేన
JanaSena Party



ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కళ్యాణం శివ శ్రీనివాసరావు కె కెతో



# జనవరి 2 నుండి 9 వరకు కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ

**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి**



**నంద్యాల బ్యూరో, డిసెంబర్ 25,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనర్ ఆదేశాల మేరకు, తిరిగి సర్వే చేయబడిన గ్రామాల్లో కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను 2026 జనవరి 2 నుండి 9 వరకు పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ భూమి మరియు పట్టాదార్ పాస్ పుస్తకాలపై హక్కులు చట్టం, 1971 ప్రకారం, పునఃసర్వేలో భాగంగా రూపొందించిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలలో రాజకీయ పార్టీల లోగోలు, పేర్లను తొలగించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చిహ్నాన్ని చేర్చడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో, జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో సజావుగా, పారదర్శకంగా పంపిణీ కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులను అప్రమత్తం చేసినట్లు పేర్కొన్నారు. కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ సందర్భంగా జనవరి 2 నుండి 9 వరకు ప్రతి రెవెన్యూ గ్రామంలో గ్రామసభలు నిర్వహించి, అర్హులైన పట్టాదారులకు ఎటువంటి పొరపాట్లు లేకుండా పాస్ పుస్తకాలు అందజేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పంపిణీ ప్రక్రియలో వెబ్‌ల్యాండ్ రికార్డులతో ముద్రిత పాస్ పుస్తకాలను పూర్తిగా క్రాస్ చెక్ చేయాలని, సంబంధిత పట్టాదారుల బయోమెట్రిక్ ధృవీకరణ ద్వారా మాత్రమే పాస్ పుస్తకాలు అందజేయాలని స్పష్టం చేశారు. ఇందుకోసం అవసరమైన బయోమెట్రిక్ పరికరాలు ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు. వీఆర్వోల ద్వారా ఆన్‌లైన్ e-KYC అప్లికేషన్ ఉపయోగించి పంపిణీ ప్రక్రియ చేపట్టాలని, లబ్ధిదారుల నుండి సరైన రసీదును రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. అలాగే, పాత పట్టాదార్ పాస్ పుస్తకాలను తిరిగి సేకరించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీపై గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం కల్పించి, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు సహా అన్ని వాటాదారులకు షెడ్యూల్‌ను ముందుగానే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పంపిణీ కార్యక్రమం సజావుగా, సమయపాలనతో జరగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వారీ పంపిణీ షెడ్యూల్‌ను ఈ నెల 30 నాటికి భూపరిపాలన ప్రధాన కమిషనర్ కార్యాలయానికి పంపించాలని అధికారులను ఆదేశిస్తూ, ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో, బాధ్యతాయుతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం

**మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదు -జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ డిసెంబర్ 25)**
రోడ్డు ప్రమాదాలను నియంత్రించడమే లక్ష్యంగా కర్నూలు జిల్లా పోలీసు శాఖ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను విస్తృతంగా చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గురువారం తెలిపారు.2025 జనవరి నుండి డిసెంబర్ 20 వరకు జిల్లాలో 9,025 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేయడమే కాకుండా ఒక నెల వరకు జైలు శిక్ష విధించేలా చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.ప్రజల భద్రత దృష్ట్యా వాహనదారులు బాధ్యతగా వ్యవహరించాలని, మద్యం సేవించిన అనంతరం వాహనాలు నడపకూడదని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్

# చిత్ర పటానికి పాలాభిషేకం





**రాయికల్ పట్టణం డిసెంబర్25( రిపబ్లిక్ న్యూస్ )** జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం లో భక్తుల సౌకర్యార్థం 96 వసతి గదుల నిర్మాణం శ్రీ పవన్ కళ్యాణ్ గారి చొరవతో టీటీడీ 35కోట్ల 19 లక్షల నిధుల తో కొండగట్టు అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడం తో జగిత్యాల జిల్లా నాయకులు జనసైనికులు హర్షం వ్యక్తం చేస్తూ
జనసేన పార్టీ జగిత్యాల జిల్లా తరుపున జగిత్యాల జిల్లా ఇంచార్జి బెక్క%శీ% జనార్దన్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కొండగట్టుల్లో ఈ డిప్యూటీ సీఎం శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమం లో చొప్పదండి నియోజకవర్గం నాయకులు జిల్లా ప్రధాన కార్య దర్శి చల్లా శివారెడ్డి జగిత్యాల నియోజకవర్గం మండలం సీనియర్ నాయకులు మండ అధ్యక్షులు మండలం అధ్యక్షులు బొల్లి రాము జగిత్యాల నాయకులు ఎడమల జై పాల్ రెడ్డి
కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామ జనసైనికులు చిర్ర అరుణ్ కుమార్ నవీన్ సందీప్ రాము. మరియు జనసైనికులు పాల్గొన్నారు

## పొలాస అయ్యప్ప మాహా పడిపూజకు హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి





**రాయికల్ పట్టణం డిసెంబర్25( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల రూరల్ మండలం పొలస గ్రామంలో అయ్యప్ప దేవాలయంలో మహా పడిపూజ సందర్భంగా ఏర్పాటుచేసిన కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణిప్రవీణ్ఈ కార్యక్రమంలో మిల్కూరి రాజన్న,ఓల్లాల రాజశేఖర్,కూర్మ రమేష్,సంఘ తిరుపతి,గడ్డి మల్లేష్, గోసంగారి నాగరాజు, జుంగోని లత శంకర్, ముద్దం నీలకంఠ, మసీదు వాణి సుధాకర్, కూర్మ రాజు, గడ్డం గంగాధర్, ఉప్పు కిషన్, రెంటం తిరుపతి, ఎడ్ల మల్లయ్య, రెంటం గంగారెడ్డి, బుర్ర వేణు, నడిపి గంగన్న, అటుకుల సులోచన, బిడుదల లక్ష్మణ్, బోనగిరి అనిల్, దశరథ రాజశేఖర్, కత్రోజి భూమేష్, సిద్ధం అఖిల్ మరియు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ స్ఫూర్తిదాత అటల్ బిహారీ వాజ్పేయి

### -రాయికల్ పట్టణ బిజెపి అధ్యక్షుడు కురుమ మల్లారెడ్డి



**రాయికల్ పట్టణం డిసెంబర్ 25( రిపబ్లిక్ న్యూస్)** :సుపరిపాలనకు స్ఫూర్తిప్రదాత అటల్ బిహారీ వాజ్పాయ్ జయంతి సందర్భంగా రాయికల్ పట్టణ అధ్యక్షుడు కురుమ మల్లారెడ్డి మాట్లాడుతూ అటల్ జి ఆశయాలు కళలను నిజం చేయాలని ప్రతిన భూనీ వారికి నివాళులర్పించారు ఈ సందర్భంగా పండితుడు, ప్రజల మనస్సులో ఇప్పటికీ ప్రతిధ్వనించే కవి క్రమశిక్షణ, సేవాభావంతో నిండిన స్వయంసేవకుడు పార్టీలకు అతీతంగా గౌరవం పొందిన రాజనీతిజ్ఞుడు"అంధేరా ఛటేగా, సూరజ్ నిక్లేగా కమల్ ఖిలేగాచీకటి తొలగిపోతుంది, సూర్యుడు ఉదయిస్తాడు, కమలం వికసిస్తుందినాకు స్ఫూర్తి దాతదేశ అత్యున్నత పౌర పురస్కారభారతరత్న బిరుదాంకితుడుస్వర్గీయ అటల్బిహారీవాజ్పేయి 101వ పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ ఉపాధ్యక్షులు అల్లే నరసయ్య కడార్ల శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు శ్రీ గద్దెసుమన్ దాసరి రవి బూర్ల గోపి కోశాధికారి తోకల శంకర్ కటకం కిషోర్ జోగ గంగ రాజం మోర వినోద్ మచ్చ శంకర్ తాటిపాముల శేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు

## కొత్త పేట్ మజీ సర్పంచ్ మీనుగు అంజయ్యను సన్మానించిన రాయికల్ మజీ జెడ్పిటిసి జాదవ్ అశ్విని



**రాయికల్ పట్టణం డిసెంబర్ 25( రిపబ్లిక్ న్యూస్)** స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన మినుగు రాజ్యాగంగు అంజయ్య ను తాజా మాజీ జడ్పీటీసీ జాదవ్ అశ్విని ని జగిత్యాల తన స్వగృహం లో మర్యాదపూర్వకంగా కలవగా అంజయ్య ను సాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

## అల్లిపూర్ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ మాజి అధ్యక్షురాలు దావ వసంత సురేష్





**రాయికల్ పట్టణం డిసెంబర్ 25( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా బిరాస నాయకులతో కలిసి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పాపులను సైతం క్షమించమనే త్యాగశీలత, ఓర్పు, సహనం, మానవ సమాజానికి క్రీస్తు చూపిన అత్యద్భుతమైన అహింసా%-%శాంతి మార్గమని అన్నారు
పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో క్రిస్టియన్ మైనారిటీలకు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను దేశానికే ఆదర్శంగా అమలు చేశామని తెలిపారు. క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు మరియు ఏసుక్రీస్తు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బర్కాం మల్లేష్ ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు మాజీ ఎంపీటీసీ వెంకటేష్ వార్డ్ సభ్యులు ప్రశాంత్ నాయకులు ముదం శ్రీను బలరాం లింగన్న పద్మయ్య దేవి భీమన్న పాస్టర్లు క్రైస్తవ సోదరీ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ కరుణ అనేది క్రిస్మస్ పండుగ

### జగిత్యాల జిల్లా వాసులకు క్రిస్మస్ శుభాకాంక్షలు :-జగిత్యాల జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ దావ వసంత






**రాయికల్ పట్టణం డిసెంబర్ 25( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల పట్టణం ధరూర్ క్యాంప్ చర్చ్ లో క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూక్రిస్మస్ పండుగ అంటే ప్రేమ, కరుణ, ఆనందానికి ప్రతీక అని సాటి మనుషులకు సాయం చేయాలని, ప్రేమ ఆప్యాయతతో తోటి వారితో ప్రవర్తించాలని క్రీస్తు బోధనలు తెలుపుతాయి అని అన్నారు.గత బిరాస పాలనలో క్రిస్మస్ పండుగ ఘనంగా నిర్వహించెవరని క్రిస్మస్ గిఫ్ట్



లో కేసీఆర్ పంపిణీ చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారుక్రిస్మస్ పండుగ ప్రజల జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని కోరుకుంటూ క్రైస్తవ సోదరులందరికీ క్రిస్మస్ పర్వదినం సందర్భంగా శు భాకాంక్షలు మరియు క్రీస్తు ఆశీస్సులు అందరికీ అందించాలని కోరుకున్నారుఈ కార్యక్రమంలో బి ఆర్ స్ నాయకులు అనురాధ వెంకటేశ్వర్ రావు బాలే శంకర్ ఎలామాద్రి కిషోర్ గాజుల శ్రీనివాస్ గంగుపెల్లి వేణు మాధవ్ రాగుల రాజు పెండం గంగాధర్ సందకరి సురేష్ చెన్ని నాగేష్ పాస్టర్ లో క్రైస్తవ సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు

## రాయికల్ లక్ష్మీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్




**రాయికల్ పట్టణం డిసెంబర్ 25( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకున్నారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు వేదాంత మరంగంటి శ్రీ వాస్తవ ఆలయ ప్రధాన అర్చకులు తిరునగిరి నర్సయ్య వేణుగోపాల్ సాల్వతో సత్కరించరు ఎమ్మెల్యే వెంట మునిసిపల్ మాజీ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు రాయికల్ మున్సిపల్ మాజీ చైర్మన్ మొర హనుమాన్లు రాయికల్ సింగల్ విండో మాజీ అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి పడిగల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాల గొల్లపెల్లి అనిల్కు

# ఆర్థిక సహాయం చేయండి



**రాయికల్ పట్టణం డిసెంబర్25( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా కేంద్రం లొ గొల్లపెల్లి అనిల్ - గొల్లపల్లి రాజన్న ఒక రోడ్డు ప్రమాదనికి గురయ్యడు హెవీ లోడ్ ట్రాక్టర్ వీపు పై నుండి పోయినది ఈ ప్రమాదంలో తన ఊపిరితిత్తులు, ప్రక్కటేముకలు తీవ్రంగా దెబ్బతిన్నాయి ప్రస్తుతం జగిత్యాలలోని ఆరోగ్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు డాక్టర్లు ఊపిరితిత్తులకు మరియు కడుపులో ఆపరేషన్ చేయాలని చెప్పారు దీనికి పెద్దమొత్తం లో డబ్బు ఖర్చు అవుతుంది అని చెప్పారు వీళ్లు ఇప్పటికే ఎంతో ఆర్థిక సమస్యలతో బాద పడుతున్నారు ఇలాంటి సమయంలొ జరగడం బాధాకరం ఆపరేషన్ కోసం డబ్బు అవసరం అవుతుంది కావున గొల్లపల్లి అనిల్ మరియు వాళ్ళ కుటుంబం ఈ విపత్కర పరిస్థితిని తట్టుకొని నిలబడాలంటే మీ అందరి సహాయం సహకారం ఎంతో అవసరం దయచేసి మీ శక్తి కొద్ది మీకు తోచినంత ఆర్థికంగా సహాయం చేసి మా కుటుంబాన్ని ఆదుకోవాలని మీరు చేసే చిన్న సహాయం మా తమ్ముడి జీవితాన్ని మారుస్తుంది ఈ క్రింది నంబర్లకు డబ్బులు పంపవలసిందిగా మా మనవి తల్లావంశీ 7032180106కెలం సాత్విక్ 8500816542గొల్లపెల్లి జలంధర్ 6309773137

## రాయికల్ బేతని చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**రాయికల్ పట్టణం డిసెంబర్ 25( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ బేతాని చర్చ్ లో క్రిస్మస్ వేడుకలు డాక్టర్ ప్రకాష్ రాజ్ చర్చ్ లో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రేమ కరుణ చూపేదే క్రిస్మస్ పండుగ అని ఈ సందర్భంగా రాయికల్ మండల ప్రజలకుక్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మొర హన్మాండ్లు మాజీ సింగల్ వీండో అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి మైతాపూర్ గన్నె రాజిరెడ్డి రాయికల్ మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు

# పరస్పర విమర్శలతో ఒరిగేదేమిటి

తెలంగాణ రాజకీయాలు గమ్మత్తుగా సాగుతున్నాయి. కెసిఆర్ విమర్శలు, సిఎం రేవంత్ ప్రతి విమర్శలు జుగుప్సాకరంగా ఉన్నాయి. పరస్పర విమర్శలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రెండేళ్లు దాటినా కెసిఆర్, బిఆర్ఎస్ అవినీతి విచారణలు, చర్యల్లో ఒక్క అడుగు కూడా పడలేదు. విచారణల పేరుతో కాలయాపన తప్ప మరోటి కానరావడం లేదు. ఏతావాతా రాజకీయ నాయకుల అవినీతిని పరస్పరం భరించే ఒప్పందాలు జరిగాయా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. మొత్తానికి విభజన తరవాత తెలంగాణ దగా పడ్డదన్నది నిజం. అన్నింటికి మించి తెలంగాణ వ్యవహారాలను ప్రజలనుంచి దూరం చేసి మూడు పార్టీలు ఆటలాడుతు న్నాయి. కాంగ్రెస్ మీద బిఆర్ఎస్, బిఆర్ఎస్ మీద కాంగ్రెస్, ఈ రెండింటిపై బిజెపిలు విమర్శలు చేసుకోవడం పరిపటిగా మారింది. ప్రజలకు మంచి చేద్దామన్న ఆలోచన ఒక్కరికీ లేదు. రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేసి, మళ్లీమళ్లీ అప్పులు చేస్తున్నారు. అవసరం లేని ఖర్చులనే ప్రస్తావిస్తున్నారు. రాజకీయంగా తామే బలంగా ఉండాలని, తామే పాలించాలన్న ఆలోచన తప్ప మరోటి కానరావడం లేదు. కెసిఆర్ హయాంలో జరిగిన అప్పుల గురించి కెసిఆర్ కూడా మాట్లాడడం లేదు. జరిగిన తప్పులు, అప్పులకు ఎవ్వరు కూడా బాధ్యత వహించడం లేదు. ఇదంతా ప్రజల ఖర్మకు వదిలేశారు. ఇకపోతే కెసిఆర్ తనయ ఇప్పుడు స్వతంత్రంగా రాజకీయాలు చేస్తున్నారు. బిఆర్ఎస్ బహిష్కరించాక ఆమెకు ఇప్పుడి ప్పుడే జ్ఞానోదయం అవుతోంది. పదేళ్ల పాలనా కాలంలో తాను నిమిత్త మాత్రురాలినని అంటున్నారు. అన్నింటికి మంచి ఆమె ఎక్కడికి వెళ్లినా సమస్యలు స్వాగతిస్తున్నాయి. ఆమె ఇవన్నీ చూసి ఆశ్చర్యంతో పాటు క్షమాపణలు చెబుతున్నారు. తనతండ్రి పదేళ్ల కాలంలో బంగారు తెలంగాణ అన్నది జరగలేదని, గుర్తిస్తున్నందుకు ప్రజలకు కూడా తెలిసి వస్తోంది. పదేళ్ల పాలనో కెసిఆర్ తెలంగాణను ఆగం చేశారని, దోపిడీ చేశారని, ఎక్కడా అభివృద్ధి జరగలేదని కవిత పర్యటనల ద్వారా నిత్యం తెలుసుకుంటున్నాం. ఆనాడు నాకు




ఎలాంటి అధికారం లేదని, ఒక్క టీచర్‌ను కూడాబదిలీ చేయించుకునే అవకాశం రాలేదని వలపోస్తున్నారు. బీఆర్ఎస్ నేతలపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో ఆమె ఇప్పుడు ఒక సంచలన నాయకురాలిగా మారారు. అయితే ఆమె ఆరోపణలు, విమర్శలు తండ్రి పార్టీని మరింతగా దెబ్బతీస్తా యన్నది నిజం. అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారుతాయన్నది కూడా అంతే నిజం. కాళేశ్వరం నుంచి కూకట్‌పల్లి భూకబ్జాల దాకా తీవ్ర ఆరోపణలు చేస్తూ ఆమె ఒక సంచలన నాయకురాలిగా మారి పోయారు. బిఆర్ఎస్‌లో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేల భూదందాలు, అక్రమాలపై విరుచుకు పడుతున్న తీరుతో ఆమె ప్రజల్లో మళ్లీ కొంత సానుభూతిని పొందే ప్రయత్నాల్లో సాగుతున్నారు. అయితే లిక్కర్ స్కామ్‌తో కవిత పొలిటికల్ కెరీర్‌కు కాస్త ఇబ్బంది ఏర్పడింది. అప్పటికే కేసీఆర్ పదేండ్ల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఇలా ఎవరికి వారు స్వార్థ రాజకీయాలకు తెలంగాణను బలి తీసుకున్నారు. అందుకేనేమో ఇప్పుడు కవిత వ్యాఖ్యలు సంచలనం కలిగిస్తున్నాయి. మొదటి నుంచి కూడా పార్టీలో తనకు ప్రాధాన్యమిచ్చేవారు కాదని కవిత చెపుతోంది. ఎంపీగా ఉన్నపుడు తనను నిజామాబాద్‌కు మాత్రమే పరిమితం చేశారని చెపుతోంది. నేటి కాలంలో వారసత్వాలు లేని రాజకీయాలు నడవడం లేదు. కెసిఆర్ కూడా అందుకు అతీతుడు కాడని నిరూపించుకున్నారు. బీజేపీ, కమ్యూనిస్టులు మాత్రమే ఇందుకు భిన్నంగా ఉంటారు. కిందిస్తాయిలో ఆ పార్టీ నేతల వారసలు కూడా ఇప్పుడిప్పుడు మెల్లగా బయటకు వస్తున్నారు. భారతదేశంలో ఏ పార్టీ వారసత్వ రాజకీయాలకు అతీతం కాదు. కాకపోతే, ఒకే కుటుంబంలో కొడుకు, కూతురు, మేనల్లుడిని ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకుని వచ్చారు. తన బందు గణాన్ని కూడా తెచ్చి పెట్టుకున్నారు. తన కులం వారికి అగ్ర తాంబూలంఇచ్చారు. ఎక్కడెక్కడో ఉన్న వారిని ముందువరసలో పెట్టారు. ఇలా మొత్తం ఒకే కులం వారు గత పదేళ్లపాటు డామినేషన్ చేశారు. ఇప్పుడు అదే దెబ్బకొట్టింది. అదే అధికారాన్ని దూరం చేసింది. చివరకు కెసిఆర్‌కు వారసుల నుంచే సమస్యలు ఎదురవుతున్నాయి. కేసీఆర్ అడ్డదిడ్డంగా సంపాదించినర సంపదలో వాటా వివాదం కారణంగానే కవితను బయటకు పంపారని అంటున్నారు. సిఎం రేవంత్ రెడ్డి అయితే పదేపదే ఇదే చెబుతున్నారు. గత ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి తమ పార్టీవారే తనను కావాలని ఓడించారని ఇప్పుడు కవిత చెపుతోంది. మంచి వక్తగా పేరున్న కవిత బాగా సంపాదించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. తనకేమీ తెలియదని ఇప్పుడు చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆమెను దగ్గరగా చూసిన వారు మాత్రం నిజమేమిటో తెలుసుకోగలరు. లిక్కర్ కేసు ద్వారా ప్రతిష్ట దెబ్బతిన్నదన్నది నిజం. తిరిగి పరువు కాపాడుకోవాలనే ఆరాటం కవితలో బాగా కనిపిస్తోంది. అందుకే జాగృతి జనంబాట పట్టారు. రాజకీయాల్లో అపవాదుకు గురైనపుడు, కుటుంబం దూరం పెడుతున్నపుడు, తనకు మిగిలింది రాజకీయ మార్గమే అని కవిత భావించి ఉంటుంది. ఆమె చేపట్టిన తిరుగుబాటు రాజకీయం తండ్రి పార్టీని దెబ్తీస్తుందని తెలిసినా , తన రాజకీయ ఎజెండా కోసం ఆమె దేనినీ లెక్క చేయడం లేదని కనిపిస్తోంది. కాళేశ్వరంలో జరిగిన అవినీతికి హరీశ్‌రావే కారణంగా ఆమె చేసిన విమర్శలు సంచలనంగా మారాయి. ఎవ్వరినీ వదలకుండా అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. తాను మాత్రం కడిగిన ముత్యం అని చెప్పుకునే ప్రయత్నం కూడా చేస్తున్నారు. కెసిఆర్ కూతురుగా రాజకీయాల్లోకి వచ్చిన కవిత ఇప్పుడు తనకుతానుగా రాజకీయంగా నిలదొక్కుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఆమె ఏమేరకు విజయం సాధిస్తారన్న చూడాలి. అయితే తెలంగాణ వేదికగా రాజకీయ పార్టీలు విన్యాసం చేస్తున్నాయి. తెలంగాణ విడివడ్డ తరవాత కూడా పెద్దగా ఆశించిన ప్రయోజనం మాత్రం నెరవేరలేదు. రాజకీయాలు వారి సౌలభ్యం కోసం మారాయి. ప్రజలు మాత్రం పావులుగా మారారు. ఈ తరహా రాజకీయాలను దూరం చేయాలంటే ప్రజలు చైతన్యం కావాలి. దగుల్బాజీ రాజకీయాలను దునుమాడాలి.

## మహారాష్ట్రలో అదుపుతప్పిన కారు

### ప్రమాదంలో నలుగురు మహిళల మృతి

### మృతులను కాగజ్‌నగర్ వాసులుగా గుర్తింపు

**కాగజ్‌నగర్,డిసెంబర్ 25:** క్రిస్మస్ పండగ పూట దేశంలో పెను విషాదలు చోటు చేసుకుంది. గురువారం తెల్లవారుజున కర్ణాటకలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 17 మంది మృతి చెందిన ఘటన జరిగి కొన్ని గంటలు కూడా గడవక ముందే... అటు మహారాష్ట్రలో మరో ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. వైద్యం కోసం వెళ్లి వస్తున్న వారిని మృత్యువు కబళించింది. వైద్యం నిమిత్తం మహారాష్ట్ర వెళ్లిన ఓ పేద కుటుంబం తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ప్రాణాలు కోల్పోయారు. వీరంతా తెలంగాణ రాష్ట్రం కొమురం భీం జిల్లాకు చెందిన వారుగా గుర్తించారు. మహారాష్ట్ర లోని చంద్రాపూర్ జిల్లా దేవాడ దగ్గర ఓ కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. కొమురం భీం జిల్లా కాగజ్‌నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ జాకీర్ కుటుంబ సభ్యులు, తమ బంధువులతో కలిసి వైద్యం కోసం మహారాష్ట్ర నాగపూర్‌లోని ఓ ఆస్పత్రికి వెళ్లారు. వైద్యం చేయించుకున్న అనంతరం తిరిగి సొంతూరుకు బయలుదేరిన



సమయంలో అనుకోని ప్రమాదం వారిని వెంటాడింది. రేవాడ సమీపంలోని ఓ బ్రిడ్జ్ వద్ద వీరు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న వారిలో నలుగురు మహిళలు మృతి చెందారు. మృతులు సల్మా బేగం, శబ్రీమ్, ఆఫ్జా బేగం, సహారగా గుర్తించారు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో హుటాహుటిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ కుటుంబంలోని నలుగురు చనిపోవడంతో కాగజ్‌నగర్‌లో విషాదం నెలకొంది.

## బోల్తాపడ్డ విహారయాత్ర స్కూల్ బస్సు




### స్వల్ప గాయాలతో బయటపడ్డ విద్యార్థులు

**జడ్చర్ల,డిసెంబర్25:** మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ వద్ద స్కూల్ బస్సు బోల్తా పడింది. పలువురు విద్యార్థులు స్వల్పంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణపేట జిల్లా మరికల్ లోని మణికంఠ జూనియర్ కాలేజీకి చెందిన బస్సు విహారయాత్రకు వెళుతుండగా బోల్తా పడింది. హైదరాబాద్‌లోని జలవిహార్‌కు వెళ్లేందుకు కాలేజీకి చెందిన బస్సులో ప్రయాణిస్తున్నారు.

ఈ క్రమంలో బాలా నగర్ వద్ద హైదరాబాద్–బెంగళూరు హైవేపై ప్రమాదవశాత్తు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో విద్యార్థులకు స్వల్ప గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. త్రుటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## అటల్ బాటలో మోదీ 'రిఫామ్ ఎక్స్‌ప్రెస్'






అజాత శత్రువు, భారతరత్న మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ అటల్‌బిహారీ వాజ్‌పేయి శతజయంతి సంవత్సరం పూర్తవుతున్న సందర్భమిది. భారతదేశంలో సుపరిపాలనకు మార్గదర్శనం చేసిన ఆయన ఐదేళ్లపాటు ప్రధానమంత్రిగా కొనసాగిన తొలి కాంగ్రెసేతర రాజకీయవేత్త. ప్రజాసంక్షేమంపై శ్రద్ధ, దేశ భద్రతపై రాజీలేని విధానంతోపాటు సంస్కరణల విషయంలో పూర్తి నిబద్ధతతో దేశాన్ని పాలించారు. సంకీర్ణ సర్కారును నడుపుతూనే వివిధ రంగాల్లో ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు దేశాభివృద్ధికి బాటలు వేశాయి. ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా వాజ్‌పేయి బాటలోనే నడుస్తూ 'సుపరిపాలన'ను సంస్కరణల ద్వారా ఆచరణలో చూపిస్తున్నారు.మూడోసారి అధికారంలోకి వచ్చాక మోదీ సర్కారు సంస్కరణల విషయంలో మరింత స్పష్టమైన విధానంతో పనిచేస్తోంది. 'వికసిత్ భారత్%-%2047' లక్ష్యాలను చేరుకునేందుకు కేంద్ర ప్రభుత్వం పక్కా ప్రణాళికలతో ముందుకెళ్తోంది. ఈ ఏడాదిలోనే క్రీడలు, మినరల్ ఎక్స్ఛేంజ్, పోర్ట్స్, వైద్యం మొదలైన రంగాల్లో సుమారు 20 కీలకమైన బిల్లులను తీసుకొచ్చింది. ఈ శీతాకాల సమావేశాల్లో మొత్తం 10 కీలక బిల్లులు తీసుకురాగా, ఎనిమిది బిల్లులు ఉభయసభల ఆమోదం పొందాయి. ఈసారి సమావేశాల్లో ఉపాధి కల్పన, అణుశక్తి, బీమా, పన్నుల హేతుబద్ధత, దీర్ఘకాల ఆర్థిక స్థిరత్వం తదితర అంశాలపై బిల్లులను పార్లమెంటు ముందుకు తీసుకొచ్చింది. వచ్చే రెండు దశాబ్దాలపాటు దేశానికి ఏమేం అవసరమో గుర్తించి.. దేశహితం కోసం వాటిని చట్టరూపంలోకి తీసుకొచ్చింది. ఇవి కాకుండా.. 'రిపీలింగ్ అండ్ అమెండింగ్ బిల్%-%2025' ద్వారా.. 1886 నాటి ఇండియన్ ట్రామ్ వేస్ బిల్ వంటి దాదాపు 70 కాలం చెల్లిన చట్టాలను కూడా తొలగించింది.వాజ్‌పేయి హయాంలో గ్రామీణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. 2001లో 'సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన' పథకాన్ని తీసుకొచ్చి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన, ఆహార భద్రతకు బాటలు వేశారు. ఆ తర్వాత 'ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన' ద్వారా గ్రామాలకు అనుసంధానం పెంచారు. వాజ్‌పేయి సంపూర్ణ గ్రామ స్వరాజ్య స్వప్నాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మోదీ సర్కారు వికసిత్ భారత్%-%గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవికా మిషన్ గ్రామీణ్%-%2025 బిల్లు (జీ రామ్ జీ)ను తీసుకొచ్చింది. ఉపాధి హామీ, నైపుణ్యం, జీవనోపాధి, కార్మికులకు గౌరవప్రదమైన జీవనాన్ని కల్పించడం ద్వారా వికసిత భారత్ నిర్మాణానికి బాటలు వేసేలా ఎన్డీయే ప్రభుత్వం ఈ బిల్లుకు రూపకల్పన చేసింది. ఈ పథకంలో ఉన్న 100 రోజుల పనిదినాలను 125కు పెంచి భరోసా ఇచ్చింది. కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి 15 రోజుల్లోగా పని తప్పనిసరిగా కల్పించాలని, లేదంటే వారికి పరిహారం అందించాలని స్పష్టం చేసింది. చట్టం అమల్లో పారదర్శకత తీసుకొచ్చేందుకు సాంకేతికత వినియోగాన్ని తప్పనిసరి చేసింది. చెల్లింపులకు సంబంధించి బయోమెట్రిక్ ధ్రువీకరణ, ప్రణాళికల తయారీ, నిర్వహణ కోసం జియోస్పేషియల్ టెక్నాలజీ వినియోగం, పనిని ట్రాక్ చేసేందుకు మొబైల్ అప్లికేషన్‌ను ఈ చట్టం తప్పనిసరి చేసింది. కొత్త చట్టంలో ఉపాధి హామీతో పాటు వివిధ ప్రభుత్వ విభాగాల సమన్వయంతో గ్రామాల్లో నీటి సంరక్షణ, సాగునీటి సౌకర్యాల మెరుగు, అటవీకరణ పెంచడం, గ్రామీణ రహదారులు, పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం, ధాన్యం నిల్వ కేంద్రాల వంటి మౌలిక వసతులు చేపట్టవచ్చు. దీంతో గ్రామీణ కార్మికులకు జీవనోపాధి మెరుగుపడి, వ్యవసాయ రంగానికి మేలు జరగనుంది.వాజ్‌పేయి హయాంలో అంతర్జాతీయ ఒత్తిడులను లెక్కచేయకుండా భారతదేశం అణుపరీక్షలను నిర్వహించింది. "భారత్ ఇప్పుడు అణ్వస్త్రదేశం. భారతదేశ భద్రతకు, ఆత్మనిర్భరతకు ఈ ప్రయోగం అత్యవసరం" అని అప్పుడు వాజ్‌పేయి పేర్కొన్నారు. ఈ స్ఫూర్తితో మోదీ సర్కారు అణు ఇంధన రంగంలో మరింత పురోగతి సాధించేందుకు శాంతి (ద సస్టేనబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫామింగ్ ఇండియా) బిల్లు%-%2025ను తీసుకొచ్చింది. 2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుదుత్పత్తి, 2070 నాటికి కర్బన ఇంధన వినియోగం నిలిపివేత లక్ష్యంగా ఈ బిల్లును రూపొం దించారు. కఠినమైన, భద్రతాపరమైన నిబంధనల పరిధిలో.. అణు ఇంధన రంగంలో ప్రైవేటు సంస్థలు పనిచేసేందుకు ఈ బిల్లు బాటలు వేసింది. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ దిశలో భవిష్యత్ విద్యుత్ అవసరాలను పూర్తిచేసేందుకు ఈ బిల్లు ఉపయుక్తం కానుంది.పోటీ ప్రపంచంలో ఏఐ, క్వాంటమ్ టెక్నాలజీ, సెమీకండక్టర్ల తయారీ మొదలైన అధునాతన సాంకేతికతల వినియోగానికి నిరంతర, నాణ్యమైన విద్యుత్ అవసరం. అణువిద్యుత్‌తోనే ఇది సాధ్యం. అందుకే ఈ రంగంలో ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించాలని కేంద్రం నిర్ణయించింది. అణుశక్తి చట్టం%-%1962, అణు నష్టానికి పౌర బాధ్యత చట్టం%-%2010లను రద్దు చేయడం ద్వారా, అంతర్జాతీయ అణుశక్తి పర్యావరణ వ్యవస్థ సహకారాన్ని పొందుతూ దేశీయ అణుశక్తిని మరింత బలోపేతం చేసుకునే దిశగా ఈ బిల్లు ఉపయోగపడుతుంది. ఈ ప్రయత్నంలో ఒకవేళ ఏమైనా ఇబ్బందులు తలెత్తితే, నష్టనివారణ కోసం 'న్యూక్లియర్ లయబిలిటీ ఫండ్'ను ఏర్పాటు చేసింది.అందరికీ బీమా భరోసా ఉండాలనేది బీజేపీ ఆలోచన. వాజ్‌పేయి ప్రభుత్వం 1999లో ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ యాక్ట్ (ఐఆర్‌డీఏ)ను తీసుకొచ్చింది. బీమా రంగంలో ప్రైవేటు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు (26శాతం) బాటలు వేస్తూనే ఓ చట్టబద్ధమైన నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేసింది.

# మీరు మీ దేశం కోసం, త్రివర్ణ పతాకం గౌరవం కోసం ఆడుతున్నారు

**• ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు**

గురువారం జరిగిన సంసద్ ఖేల్ మహోత్సవ్ ముగింపు కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందరు తల్లిదండ్రులకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. 2014కి ముందు క్రీడా విభాగంలో ,జట్టు ఎంపికలో ఉన్న అవకతవకలు ఇప్పుడు ముగిశాయని ఆయన అన్నారు. ఇప్పుడు పేద కుటుంబాల పిల్లలు కూడా కష్టపడి పని చేయడం ప్రతిభ ద్వారా ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారు. యువతలో క్రీడా సంస్కృతి, నాయకత్వ నైపుణ్యాలను ప్రోత్సహించడానికి నిర్వహించిన 'సంసద్ ఖేల్ మహోత్సవ్'లో ప్రధాని మోదీ మాట్లాడుతూ, నగరాల నుంచి గ్రామాల వరకు అన్ని నేపథ్యాల ప్రజలు ఈ ఉత్సవంలో పాల్గొనడం దాని పరిధి, ప్రభావాన్ని చూపుతుందని అన్నారు. 'ఈ ఉత్సవం యువత నిర్మాణం ద్వారా జాతి నిర్మాణం అనే మంత్రానికి బలమైన స్తంభంగా మారుతోంది. సంసద్ క్రీడా ఉత్సవం ద్వారా దేశం వేల మంది ప్రతిభావంతులైన ఆటగాళ్లను పొందుతోంది. క్రీడల నుంచి నేర్చుకునే క్రీడా స్ఫూర్తి, గెలుపు ఓటములకు మించి, సమర్థులైన, క్రమశిక్షణ కలిగిన యువతను సృష్టించడంలో సహాయపడుతుంది. అటువంటి యువతే దేశ భవిష్యత్తును నిర్మిస్తారు. ఈ ఉత్సవం సమాజ ఆలోచనలను మార్చడంలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది' అని ప్రధానమంత్రి అన్నారు.' దేశంలోని మారుమూల ప్రాంతాల నుంచి చాలా ఉదాహరణలు వస్తున్నాయి, ఇవి మొత్తం దేశానికి స్ఫూర్తినిస్తున్నాయి. ఎక్కడో ఒక వికలాంగ క్రీడాకారిణి సవాళ్లను చిన్నగా చేయడం ద్వారా ఉన్నత శిఖరాలను తాకుతోంది, ఎక్కడో ఒక మైదానంలో ఒక కుమార్తె తన కలలను నెరవేర్చుకోవడంలో బిజీగా ఉంది. సంసద్ స్పోర్ట్స్ ఫెస్టివల్ అటువంటి క్రీడాకారులకు వారి ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశాన్ని



కల్పిస్తోంది ' అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. గతంలో పిల్లలు ఆడుకోవడానికి తిట్టే సమాజంలో మార్పు ఒక దశాబ్దంలోనే సాధ్యమైందని, ఇప్పుడు తల్లిదండ్రులు ఆటలాడటం జీవితాన్ని నాశనం చేయదని గ్రహించారని, పిల్లలు క్రీడలలో పురోగతి సాధించడం ద్వారా తమ కుటుంబం మాత్రమే కాకుండా మొత్తం గ్రామం ,సమాజం విధిని మార్చగలరని ఆయన అన్నారు.' 2014 కి ముందు క్రీడల పేరుతో క్రీడా శాఖ, జట్టు ఎంపిక మౌలిక సదుపాయాలలో జరిగే అవకతవకలు ఆగిపోయాయి. పేద కుటుంబాల పిల్లలు కూడా చిన్న వయస్సులోనే ఉన్నత స్థాయికి చేరుకోగలరు. నిన్న, పదిహేను-ఇరవై ఏళ్ల యువకుడు క్రీడా మైదానంలో సెంచరీ సాధించాడు; కొందరు 32 బంతుల్లో, మరికొందరు 40 బంతుల్లో. ఇదే వారి బలం. మన యువత ఆడటానికి మరిన్ని వేదికలను అందిస్తున్నాము. ఖేలో ఇండియా, సంసద్ ఖేల్ మహోత్సవ్ వివిధ ఆటల ద్వారా ప్రతిభావంతులను గుర్తిస్తున్నారు. మన దేశంలోని రెండో మూడో టైర్ నగరాల్లో కూడా ప్రపంచ స్థాయి క్రీడా సౌకర్యాలు నిర్మితమవుతున్నాయి.' అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. 2014 కి ముందు దేశ క్రీడా బ్జడెట్ 1,200 కోట్ల కంటే తక్కువగా ఉండేదని, ఇప్పుడు అది 3,000 కోట్లకు మించి ఉందని ఆయన అన్నారు. ÷క్షఖా (టా÷-గ్గ÷ట్ ఒలింపిక్ పోడియం) పథకం ద్వారా అ÷-లథెట్లకు నెలకు 25,000 నుంచి 50,000 వరకు సహాయం అందుతున్నదని ఆయన అన్నారు. 'ఈ ప్రయత్నాలన్నీ ప్రయోజనాలను అందిస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాల్లో, మన అ÷-లథెట్లు అసాధారణంగా బాగా రాణించారు. వారు టోక్యో ఒలింపిక్స్‌లో ఏడు పతకాలు, పారిస్ పారాలింపిక్స్‌లో 29 పతకాలు గెలుచుకోవడం ద్వారా ప్రపంచ దృష్టిని ఆకర్షించారు. ఆసియా క్రీడల్లో 100కి పైగా పతకాలు గెలుచుకోవడం ద్వారా మేము మా అత్యుత్తమ ప్రదర్శనను సాధించాం. భారత అ÷-లథెట్లు ప్రపంచ క్రీడా పటంలో దేశానికి కొత్త గుర్తింపును అందిస్తున్నారు' అని ఆయన అన్నారు. 2030లో అహ్మదాబాద్‌లో కామన్వెల్త్ క్రీడలకు భారతదేశం ఆతిథ్యం ఇస్తుందని, యువతకు గొప్ప వేదికగా నిలిచే భారతదేశాన్ని ప్రపంచం చూస్తుందని ఆయన అన్నారు. 2036లో అతిపెద్ద క్రీడా కార్యక్రమం అయిన ఒలింపిక్స్‌ను నిర్వహించడానికి భారతదేశం కూడా కృషి చేస్తోందని, ప్రస్తుతం 10 లేదా 12 సంవత్సరాల వయస్సు గల యువకులు అక్కడ భారతదేశం ప్రాతినిధ్యం వహిస్తారని ఆయన అన్నారు. మనం వారిని కనుగొని, పెంపొందించి, జాతీయ వేదికపైకి తీసుకురావాలి, సంసద్ ఖేల్ మహోత్సవ్ ఇందులో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు.'ఈ రోజు నేను దేశంలోని ప్రతి ఆటగాడికి చెప్పాలనుకుంటున్నాను, మీరు మీ విజయం కోసం మాత్రమే ఆడడం లేదు. మీరు మీ దేశం కోసం, త్రివర్ణ పతాక గౌరవం కోసం ఆడుతున్నారని అన్నారు.

# ఇంగ్లాండ్ కొత్త కోచ్‌గా రవిశాస్త్రి



ఆస్ట్రేలియా చేతిలో ఎదురైన ఘోర ఓటమి ఇంగ్లాండ్ క్రికెట్లో పెను భూకంపాన్ని సృష్టిస్తోంది. కేవలం 11 రోజుల్లోనే 3-0తో సిరీస్‌ను కోల్పోవడంతో ప్రస్తుత హెడ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్ భవితవ్యంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రిని ఇంగ్లాండ్ కోచ్‌గా నియమించాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. ఇంగ్లాండ్ జట్టుకు కొత్త ఆలోచనా విధానం అవసరమని మాజీ ఇంగ్లీష్ స్పిన్నర్ మాంటీ పనేసర్ అభిప్రాయపడ్డారు. ఆస్ట్రేలియా గడ్డపై ఆ జట్టును ఎలా ఓడించాలో రవిశాస్త్రికి బాగా తెలుసని ఆయన పేర్కొన్నారు. 'ఆస్ట్రేలియాను వారి సొంత గడ్డపై మానసికంగా, శారీరకంగా, వ్యూహాత్మకంగా ఎలా దెబ్బతీయాలో తెలిసిన వ్యక్తి కావాలి. రవిశాస్త్రికి ఆ అనుభవం ఉంది. ఆయనే ఇంగ్లాండ్ తదుపరి హెడ్ కోచ్ కావాలని నేను భావిస్తున్నాను.' - మాంటీ పనేసర్ఆస్ట్రేలియాలో రవిశాస్త్రి సాధించిన విజయాలు అసాధారణం. ఆయన పర్యవేక్షణలో భారత జట్టు ఆస్ట్రేలియాలో రెండు చారిత్రాత్మక టెస్ట్ సిరీస్‌లను గెలుచుకుంది. 2018-19లో 2-1తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. 2020-21లో 2-1తో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కైవసం చేసుకుంది. ఈ రికార్డులే ఇప్పుడు రవిశాస్త్రిని ఇంగ్లాండ్ కోచ్ రేసులో నిలబెడుతున్నాయి. బ్రెండన్ మెకల్లమ్ ప్రవేశపెట్టిన దూకుడుగా ఆడే 'బాజ్‌బాల్' విధానం ఆరంభంలో విజయాలను అందించినా, కీలకమైన సమయాల్లో విఫలమవుతోంది. 2024 నుంచి ఇంగ్లాండ్ 12 టెస్టుల్లో గెలిచి, 13 టెస్టుల్లో ఓడిపోయింది. ముఖ్యంగా ఆస్ట్రేలియా వంటి అగ్రశ్రేణి జట్ల ముందు ఈ వ్యూహం పారకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తన పదవి గురించి వస్తున్న వార్తలపై మెకల్లమ్ స్పందిస్తూ.. అది తన చేతుల్లో లేదని తేల్చి చెప్పారు. 'నా పని నేను చేసుకుంటూ పోతాను. ఈ సిరీస్ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుంటాం. కానీ నేను కోచ్‌గా కొనసాగుతానా లేదా అనేది నిర్ణయించాల్సింది మేనేజ్‌మెంట్' అని ఆయన పేర్కొన్నారు. యాషెస్ ఘోర పరాజయం తర్వాత ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తోంది. మరి రవిశాస్త్రి నిజంగానే ఇంగ్లాండ్ కోచ్ బాధ్యతలు చేపడతారా అన్నది వేచి చూడాలి.

# కోహ్లీపై ఎనలేని అభిమానం !



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఆటను చూసేందుకు అభిమానులు చెట్లెక్కారు. 15 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత విరాట్ కోహ్లీ దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో బరిలోకి దిగిన సంగతి తెలిసిందే. బుధవారం బెంగళూరులోని బీసీసీఐ సెంట్రల్ ఆఫ్ ఎక్సెలెన్స్ మైదానం వేదికగా ఆంధ్ర జట్టుతో జరిగిన తొలి మ్యాచ్‌లో ఢిల్లీ తరఫున విరాట్ కోహ్లీ బరిలోకి దిగాడు. తన ఫామ్‌ను కొనసాగిస్తూ శతకంతో చెలరేగాడు. 101 బంతుల్లో 14 ఫోర్లు, 3 సిక్స్‌లతో 131 పరుగులు చేసాడు. గత ఐదు వన్డే మ్యాచ్‌ల్లో విరాట్ కోహ్లీకి ఇది మూడో శతకం కావడం గమనార్హం. లిస్ట్-ఏ క్రికెట్‌లో విరాట్ కోహ్లీ 330 ఇన్నింగ్స్‌ల్లో 58 శతకాలు నమోదు చేశాడు. సచిన్ 60 సెంచరీల రికార్డ్‌కు రెండు శతకాల దూరంలో నిలిచాడు. విరాట్ కోహ్లీ శతకంతో ఈ మ్యాచ్‌లో ఢిల్లీ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అంతర్జాతీయ మ్యాచ్‌లు లేని సమయంలో సీనియర్ ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడాలనే బీసీసీఐ నయా రూల్ నేపథ్యంలో విరాట్ కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీ బరిలోకి దిగాడు. చిన్నస్వామి స్టేడియం వేదికగా జరగాల్సిన ఈ మ్యాచ్‌కు కర్ణాటక ప్రభుత్వం అనుమతివ్వలేదు. ఆర్‌సీబీ విజయోత్సవ వేడుకల్లో చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటనలో 11 మంది అభిమానులు మృతి చెందడంతో ప్రేక్షకుల సమక్షంలో చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లు నిర్వహించకుండా కర్ణాటక ప్రభుత్వం నిషేధం విధించింది. కనీసం 2-3వేల మంది ప్రేక్షకుల సమక్షంలో మ్యాచ్ నిర్వహించేందుకు అనుమతివ్వాలని కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ విజ్ఞప్తిని కూడా ప్రభుత్వం తిరస్కరించింది. క్రిస్మస్ సెలవుల నేపథ్యంలో విరాట్ కోహ్లీని చూసేందుకు భారీగా అభిమానులు తరలి వస్తారని, భద్రత కల్పించలేమని స్పష్టం చేస్తూ అనుమతికి నిరాకరించింది. దాంతో బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మైదానంలో ఈ మ్యాచ్ నిర్వహించారు. ఈ మైదానంలోకి ప్రేక్షకులను అనుమతించలేదు. ఈ మ్యాచ్‌కు ప్రత్యక్ష ప్రసారం కూడా లేదు. దాంతో విరాట్ కోహ్లీ ఆటను చూసేందుకు అభిమానులు.. ఈ స్టేడియం సమీపంలో ఉన్న చెట్లను ఎక్కారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. చె÷-లటెక్కిన అభిమానం అంటూ ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

# రోహిత్ శర్మ సూపర్ సెంచరీ



స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ విజయ్ హజారే తొలి మ్యాచ్‌లోనే సెంచరీ బాదాడు. సోమవారం జైపూర్ వేదికగా సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ 62 బంతుల్లోనే శతకం పూర్తి చేశాడు. 237 పరుగుల లక్ష్య ఛేదనలో రోహిత్ శర్మ 94 బంతుల్లో 155 పరుగులు చేశాడు. ఇందులో 18 ఫోర్లు, 9 సిక్స్‌లు ఉన్నాయి. రోహిత్ భారీ సెంచరీతో చెలరేగడంతో ముంబయి 30.3 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి టా÷-గ్గ÷ట్‌ను ఛేదించింది. భారీ సెంచరీతో మ్యాచ్ విజయంలో కీలక పాత్ర పోషించిన రోహిత్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డ్ దక్కింది. దాదాపు ఏడేళ్ల తర్వాత విజయ్ హజారే మ్యాచ్‌లో బరిలోకి దిగిన హిట్‌మ్యాన్ తొలి మ్యాచ్‌లోనే సెంచరీ సాధించడం విశేషం. కాగా, రోహిత్ లిస్ట్ ఏ వన్డే కెరీర్‌లో అతడికి ఇదే వేగవంతమైన సెంచరీ. ఇంతకుముందు 2023లో బంగ్లాదేశ్‌పై రోహిత్ 63 బంతుల్లో సెంచరీ చేశాడు. ఇప్పటిదాకా లిస్ట్ ఏ కెరీర్‌లో 37 సెంచరీలు సాధించాడు. తాజా సెంచరీతో హిట్ మ్యాన్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఇందులో అంతర్జాతీయ వన్డేల్లో 33 సెంచరీలు కాగా, డొమెస్టిక్ కెరీర్‌లో ఇది నాలుగో శతకం. తొలుత బ్యాటింగ్ చేసిన సిక్కిం నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 236 పరుగులు చేసింది. ఇక ఇదే టోర్నీలో రోహిత్ శర్మ ఇంకో మ్యాచ్ కూడా ఆడనున్నాడు. డిసెంబర్ 26న ఉత్తరాఖండ్‌తో మ్యాచ్‌లో హిట్‌మ్యాన్ బరిలో దిగనున్నాడు. రోహిత్ ఈ మ్యాచ్‌లో ఆడుతుండడంతో స్టేడియం వద్దకు భారీగా ఫ్యాన్స్ చేరుకున్నారు. 3 వేల మందికి స్టేడియంలో అనుమతి ఇవ్వనున్నట్లు తొలుత నిర్వాహకులు ప్రకటించారు. దీంతో ఏకంగా 10 వేలకుపైగా అభిమానులు మైదానం వద్దకు చేరుకున్నారు. దీంతో స్టేడియం వద్ద భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అభిమానుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో దాదాపు అందర్నీ లోపలికి అనుమతించారు. రోహిత్ ఆడుతున్నంతసేపూ ఫ్యాన్స్ 'ముంబయి కా రాజా', 'రోహత్, రోహిత్' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మరోవైపు, ఆంధ్ర- ఢిల్లీ మ్యాచ్‌లో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సైతం శతకంతో అలరించాడు.

# శుభ్‌మన్ గిల్ ఈ ఏడాది పరుగుల రారాజు



క్రికెట్ చరిత్రలో 2025 ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుంది. ఛాంపియన్స్ ట్రోఫీ విజయం నుంచి ఆసియా కప్ వరకు టీమిండియా అప్రతిహత విజయాలను అందుకుంది. అయితే ఈ విజయాల్లో కీలక పాత్ర పోషించింది మాత్రం భారత బ్యాటర్ల అద్భుతమైన సెంచరీలే. ముఖ్యంగా సీనియర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను వెనక్కి నెట్టి యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ ఈ ఏడాది పరుగుల రారాజుగా నిలిచాడు. 7 సెంచరీలు 2025లో భారత జట్టు తరఫున అత్యధిక సెంచరీలు బాదిన ఆటగాడిగా శుభ్‌మన్ గిల్ అగ్రస్థానంలో నిలిచాడు. మూడు ఫార్మాట్లు కలిపి గిల్ మొత్తం 7 సెంచరీలు సాధించాడు. ఇందులో అత్యధికంగా టెస్టుల్లో 5 సెంచరీలు ఉండగా, వన్డేల్లో 2 సెంచరీలు ఉన్నాయి. గిల్ ఈ ఏడాది ఇంగ్లాండ్‌పై ఒకే మ్యాచ్‌లో రెండు సెంచరీలు (161, 269) చేసి రికార్డు సృష్టించాడు. 4 సెంచరీలు మరో యువ సంచలనం యశస్వి జైస్వాల్ ఈ ఏడాది 4 సెంచరీలతో రెండో స్థానంలో నిలిచాడు. టెస్టుల్లో తన ఆధిపత్యాన్ని కొనసాగించడమే కాకుండా, 2025లో తన వన్డే కెరీర్‌లో మొదటి సెంచరీని కూడా నమోదు చేయడం విశేషం. 3 సెంచరీలు కింగ్ కోహ్లీ ఈ ఏడాది టీ20ల నుంచి తప్పుకున్నప్పటికీ, వన్డే ఫార్మాట్‌లో తన విశ్వరూపాన్ని చూపించాడు. మొత్తం 3 అంతర్జాతీయ సెంచరీలు (అన్నీ వన్డేలే) సాధించి ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. ముఖ్యంగా దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో తన 52వ వన్డే సెంచరీ బాది, సచిన్ టెండూల్కర్ రికార్డును అధిగమించాడు. 3 సెంచరీలు గాయం నుంచి కోలుకుని జట్టులోకి వచ్చిన కేఎల్ రాహుల్ కూడా ఈ ఏడాది తన సత్తా చాటాడు. టెస్టులు, వన్డేల్లో కలిపి మొత్తం 3 సెంచరీలు బాది నాలుగో స్థానంలో నిలిచాడు. 2 సెంచరీలు టీమిండియా మాజీ సారథి రోహిత్ శర్మ మరియు వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ చెరో 2 సెంచరీలతో ఈ జాబితాలో ఐదో స్థానంలో ఉన్నారు. రోహిత్ తన అనుభవంతో జట్టుకు అండగా నిలవగా, పంత్ టెస్టుల్లో తన దూకుడైన ఆటతీరుతో శతకాలు సాధించాడు. మొత్తానికి 2025 సంవత్సరం శుభ్‌మన్ గిల్ కెరీర్‌లో అత్యుత్తమ ఏడాదిగా నిలిచింది. ఒకవైపు టెస్టులు, వన్డేల్లో పరుగుల వరద పారించిన గిల్, మరోవైపు టీ20 ఫార్మాట్‌లో మాత్రం ఫామ్ లేమితో జట్టులో చోటు కోల్పోయాడు. అయినప్పటికీ, అంతర్జాతీయ క్రికెట్‌లో రోహిత్, విరాట్‌ల వారసుడిగా గిల్ తన ముద్ర వేయడంలో విజయవంతమయ్యాడు.



# 'ది రాజాసాబ్' నుంచి క్రిస్మస్ కానుక.. మూడో సాంగ్ ప్రోమో

రెబల్‌స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న లెటెస్ట్ చిత్రం 'ది రాజాసాబ్'. హారర్, కామెడిగా ఈ సినిమా రూపొందింది. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి చాలానే అప్‌డేట్స్ వచ్చాయి. అవన్నీ సినిమాపై అంచనాలు తారాస్థాయిలో పెంచేశాయి. తాజాగా ఈ సినిమా నుంచ మరో అప్‌డేట్ వచ్చింది. క్రిస్మస్ కానుకగా.. 'రాజే.. యువరాజే' అంటూ సాగే మెలోడి పాట ప్రోమోని చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఇప్పటికే విడుదలైన రెండు పాటలలాగానే ఈ పాట కూడా వెంటనే ఆకట్టుకుంటుంది. అయితే పూర్తి పాటని ఎప్పుడు విడుదల చేస్తారో ప్రకటించలేదు. ఇక ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, రిద్ధి కుమార్, మాళవిక మోహన్‌లు హీరోయిన్లుగా నటిస్తున్నారు. సంజయ్ దత్ కీలక పాత్ర పోషించారు. మారుతి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. తమన్ సంగీతం అందించాడు. సంక్రాంతి కానుకగా ఈ సినిమా 2026, జనవరి 9న విడుదల కానుంది.

# అందరి కళ్ళు ఆమెపైనే!

హీరోల సంగతి కాస్త పక్కన పెడితే.. హీరోయిన్లు ఉన్నట్టుండి బరువు పెరుగుతారు. మరొకసారి బక్క చిక్కిపోయి అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఉంటారు. అయితే హీరోయిన్లు అందరూ ఇలాగే ఉంటారా అంటే కాదనే చెప్పాలి. కొంతమంది హీరోయిన్స్ మాత్రం తమ శరీరంలో జరిగే అనూహ్య మార్పుల కారణంగా ఉన్నట్టుండి బరువు పెరిగిపోయి అందరిని ఆశ్చర్య పరుస్తారు. ఆ తర్వాత సన్నబడి ఆ కొత్త లుక్కుతో మరోసారి ఆశ్చర్యపరుస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు అలాంటి వారి జాబితాలోకి ప్రముఖ హీరోయిన్ నివేదా థామస్ కూడా వచ్చి చేరింది. ఒకప్పుడు తన అందంతో నటనతో అందరినీ ఆశ్చర్యపరిచిన ఈమె సడన్ గా 35 చిన్నకథ కాదు అనే సినిమాలో గుర్తుపట్టలేనంతగా.. తల్లి పాత్రలో కనిపించి అందరిని ఆశ్చర్యపరిచింది. బరువు పెరిగిపోయి విమర్శలు కూడా ఎదుర్కొంది ఈ ముద్దుగుమ్మ. అలాంటి ఈమె ఇప్పుడు మళ్లీ తన గ్లామర్ టచ్ తో అభిమానులను సైతం మెస్మరైజ్ చేసింది. స్లీవ్ లెస్ చుడీదార్ ధరించిన ఈమె తన అందంతో కాస్త బరువు తగ్గి స్టైలిష్ గా ఫోటోలకు ఫోజులిస్తూ అభిమానులను ఆకట్టుకుంది. ఒక తాజాగా నివేదా థామస్ షేర్ చేసిన ఆ ఫోటోలు అభిమానులను ఆకట్టుకోవడమే కాకుండా పిక్ అప్ ది డే అని అవమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. అలా తన అందంతో మరోసారి వార్తల్లో నిలిచింది నివేదా థామస్. నివేదా థామస్ సినిమాల విషయానికొస్తే.. చివరిగా 35 చిన్న కథ కాదు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇప్పుడు కొత్త ప్రాజెక్టు ప్రకటించకపోయినా ఇలా తన లుక్కుతో హాట్ టాపిక్ గా మారింది. 1994 నవంబర్ 2న మద్రాసులో జన్మించిన ఈమె ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం నుండి బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ పూర్తి చేసింది. పేరుకే తమిళ నటి అయినప్పటికీ ఏకంగా ఆరు భాషలను అనర్గళంగా మాట్లాడగలదు. అలా మలయాళం, తమిళ్ ఫ్రెంచ్, హిందీ, తెలుగు, ఇంగ్లీష్ భాషలలో పట్టు సాధించింది. సన్ టీవీలో ప్రసారమైన ప్రముఖ తమిళ సీరియల్ మై డియర్ భూతం లో నటించి బాలనటిగా తన కెరీర్ ను మొదలుపెట్టిన ఈమె ఆ తర్వాత నటిగా తన కెరియర్ ను ఆరంభించింది. అలా 2008లో మొదలైన ఈమె నటన ప్రస్థానం 2016 వరకు తమిళ్, మలయాళం చిత్రాలలో నటించింది. ఇక 2017లో తొలిసారి నిన్ను కోరి అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన నివేదా థామస్.. ఆ తర్వాత జై లవకుశ సినిమాలో కూడా నటించింది. ఇక 118, బ్రోచేవారెవరురా, జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్ , వకీల్ సాబ్ వంటి చిత్రాలలో నటించి ప్రేక్షకులను అలరించింది. ఇక సినిమాలే కాకుండా వెబ్ సిరీస్లలో కూడా నటించింది ఈ ముద్దుగుమ్మ. ఇక ప్రస్తుతం ఈమె షేర్ చేసిన ఈ ఫోటోలు చూసి అభిమానులు.. అందరి కళ్ళు ఈమె పైనే అంటూ కూడా కామెంట్లు చేస్తున్నారు.



# 'నారి నారి నడుమ మురారి' షూటింగ్ పూర్తి



చార్మింగ్ స్టార్ శర్వా నటిస్తున్న పూర్తి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ నారి నారి నడుమ మురారి. రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రం నవ్వులు, భావోద్వేగాలు, ఆకట్టుకునే ఫ్యామిలీ డ్రామా కలయికలో పర్ఫెక్ట్ ఫెస్టివల్ మూవీ. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలుగా నటించారు. ఇటీవలే రిలీజ్ చేసిన టీజర్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. తాజాగా ఈ సినిమా షూటింగ్ ని పూర్తి చేసుకుంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సినిమా జనవరి 14వ తేదీన సాయంత్రం 5:49 గంటలకు ఫస్ట్ షోతో థియేటర్లలో విడుదల కానుంది.

# 'జైలర్ 2'లో షారుక్ ఖాన్..

## ఆకాశాన్నంటుతున్న అంచనాలు!



సూపర్‌స్టార్ రజనీకాంత్ కెరీర్‌లో మరో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన చిత్రం 'జైలర్'. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించింది. ఆ విజయంతోనే ఇప్పుడు తెరకెక్కుతున్న 'జైలర్ 2'పై అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. 'జైలర్' మొదటి భాగంలో మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, జాకీ ష్రాఫ్ వంటి అగ్ర నటులు అతిథి పాత్రల్లో మెరిసి అభిమానులను అలరించారు. అదే ట్రెండ్‌ను కొనసాగిస్తూ, 'జైలర్ 2'ను మరింత భారీగా రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి చేసిన వ్యాఖ్యలు ఈ హైప్‌ను మరింత రెట్టింపు చేశాయి. మిథున్ చక్రవర్తి తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఈ సీక్వెల్‌లో షారుక్ ఖాన్, మోహన్‌లాల్, రమ్యకృష్ణ, శివరాజ్‌కుమార్ కీలక అతిథి పాత్రల్లో కనిపించనున్నారని వెల్లడించారు. ముఖ్యంగా షారుక్ ఖాన్ పేరు అధికారికంగా వినిపించడంతో, అభిమానులు ఆనందంలో మునిగిపోయారు. ఈ చిత్రంలో మిథున్ చక్రవర్తి కూడా కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సీక్వెల్‌లో తన పాత్ర గురించి ఇప్పటికే శివరాజ్‌కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్ట్ 1 ఎక్కడ ముగిసిందో, అక్కడి నుంచే పార్ట్ 2 ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. తన పాత్రకు ఈసారి ఎక్కువ స్క్రీన్ టైమ్ ఉంటుందని వెల్లడించారు. ఇప్పటికే కొంత షూటింగ్‌లో పాల్గొన్నానని, జనవరిలో మిగతా భాగం పూర్తి చేస్తానని తెలిపారు. 'జైలర్'లో రజనీకాంత్‌ను పవర్‌ఫుల్‌గా చూపించిన విధానం, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, స్టైలిష్ ప్రెజెంటేషన్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. అదే స్టైల్‌ను మరింత అప్‌గ్రేడ్ చేసి, 'జైలర్ 2'ను మరింత గ్రాండ్‌గా తీర్చిదిద్దుతున్నారని సినీ వర్గాల సమాచారం. మరోవైపు, 2026 జూన్ 12న 'జైలర్ 2'ను విడుదల చేయాలని చిత్ర యూనిట్ లక్ష్యంగా పెట్టుకుంది. పాన్ ఇండియా స్థాయిలో భారీ ప్రమోషన్లతో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

# హాట్ బాంబ్ పేల్చిన ప్రగ్యా జైస్వాల్..



ఈ మధ్యకాలంలో సెలబ్రిటీలు ఎక్కువగా తోటి నటీనటుల బర్తడే పార్టీలకు , పెళ్లిళ్లకు, ఇతర ఈవెంట్లకు హాజరవుతూ ఆ ఈవెంట్లలో స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తున్న విషయం తెలిసిందే. అక్కడ తమ దుస్తులతోనే కాదు తమ అందాలతో కూడా అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తూ ఆ ఈవెంట్ కే కొత్త అందాన్ని తీసుకొస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఒక బర్తడే పార్టీలో సందడి చేసిన బాలయ్య బ్యూటీ ప్రగ్యా జైస్వాల్ ఊహించని రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అటు సెలబ్రిటీలను కూడా తన అందంతో మెస్మరైజ్ చేసింది. %అసలు విషయంలోకి వెళ్తే.. రకుల్ ప్రీత్ సింగ్ భర్త ప్రముఖ నిర్మాత, నటుడు అయినా జాకీభగ్నాని పుట్టినరోజు వేడుకలు ఇటీవల ఘనంగా జరిగాయి. ముఖ్యంగా పలువురు సెలబ్రిటీలకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు జాకీ భగ్నానీ.అలా బర్తడే వేడుకకు హాజరైన ప్రగ్యా జైస్వాల్ తన అందంతో అందరిని ఒక్కసారిగా మెస్మరైజ్ చేసింది. పింక్ కలర్ మినీ షాట్ ధరించిన ఈమె.. పాపారాజీల ఫోటోలకు ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది. ఈమె అందాలను చూసిన అభిమానులు ప్రగ్యా అందాలతో హాట్ బాంబు పేల్చింది అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే తన గ్లామర్ తోనే అందర్నీ కట్టి పడేసింది ఈ ముద్దుగుమ్మ. ప్రగ్యా జైస్వాల్ విషయానికి వస్తే.. 2014లో తమిళ్ చిత్రం విరాట్టు ద్వారా నటన రంగంలోకి అడుగు పెట్టిన ఈమె.. ఆ తర్వాత 2015లో తెలుగు పీరియాడికల్ డ్రామా కంచె సినిమాతో మొదటి విజయాన్ని సొంతం చేసుకుంది.. మెగా హీరో ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా వచ్చిన ఈ సినిమాకి క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. ఇందులో ప్రగ్య కట్టు బొట్టుతో అందరి దృష్టిని విపరీతంగా ఆకట్టుకుంది. ఇందులో అత్యుత్తమ నటన కనబరిచినందుకు గాను ఉత్తమ నూతన నటి విభాగంలో గద్దర్ అవార్డును దక్కించుకుంది. అలాగే సౌత్ ఫిలింఫేర్ అవార్డు కూడా లభించింది. తెలుగులో మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె.. అటు హిందీ రంగ ప్రవేశం చేసింది. అక్కడ టిటూ ఎంబీఏ అనే సినిమాతో బాలీవుడ్ రంగ ప్రవేశం చేసింది. తెలుగులో నక్షత్రం , ఆచారి అమెరికా యాత్ర వంటి చిత్రాలలో నటించినా పెద్దగా గుర్తింపు రాలేదు.

# 'హైలెస్సో'లో వడ్డీ కాంతమ్మగా..



సుడిగాలి సుధీర్‌గా అందరికీ సుపరిచితుడైన సుధీర్ ఆనంద్ హీరోగా ప్రసన్న కుమార్ కోట దర్శకత్వం వహిస్తున్న చిత్రం హైలెస్సో. వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. ఇది వారి బ్యానర్‌కు ప్రొడక్షన్ నంబర్ 1, సుధీర్ ఆనంద్‌కు హీరోగా ఐదవ చిత్రం. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రంలో కోర్ట్ సినిమాలో తన ఇంటెన్స్ నటనతో ఆకట్టుకున్న శివాజీ విలన్‌గా కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ కి అద్భుతమైన స్పందన వస్తోంది. ప్రముఖ కన్నడ నటి అక్షర గౌడ ఈ కీలక పాత్రలో కనిపించనున్నారు. బుధవారం అక్షరగౌడకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మేకర్స్ వడ్డీ కాంతమ్మగా ఆమె ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. వడ్డీ కాంతమ్మ గెటప్ లో అక్షరగౌడ లుక్ అందరినీ ఆకట్టుకుంది. ఈ సినిమాలో నటాషా సింగ్, నక్ష శరణ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. హై లెస్సో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది.